Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 243 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 26-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# మెట్రో ఇక సర్కారీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టును తన ఆధీనంలోకి తీసుకోనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్ అండ్ టీ సీఎండీ మధ్య అంగీకారం కుదిరింది. దీని ప్రకారం మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఎల్ అండ్ టీకి ఉన్న రూ. 13 వేల కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తుంది. అంతేకాకుండా, ఎల్ అండ్ టీకి రూ. 2,100 కోట్లు నగదు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

2



## పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కెటిఆర్ అరెస్ట్ తప్పదని, పండుగ తర్వాత అరెస్టు ఉండే అవకాశం ఉందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ చేసి కెసిఆర్, కెటిఆర్‌లు ఎన్నికల్లో గెలిచారని ఆయన విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయం ఏఐసిసి పరిధిలో ఉందని సరైన సమయంలో సరైన నిర్ణయం అధిష్టానం తీసుకుంటుందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని పిసిసి అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ఎంపిక గురించి సర్వేలు చేస్తున్నామని, సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు ఇస్తామని ఆయన అన్నారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. సిఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్, బొంతు రాంమ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్ తో సహా పలువురు టికెట్ ఆశిస్తున్నారని, జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని ఆయన అన్నారు. డిసిసిల అంశంపై సమావేశంపై రాహుల్ గాంధీతో మీటింగ్ ఉంటుందని, ఈ సమావేశానికి ఏఐసిసి కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని ఆయన చెప్పారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది

మిగతా 2లో



## రాబోయే రోజుల్లో హర్యానాలో ఐఎన్ఎల్డీ అధికారంలోకి రాబోతుంది

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో హర్యానాలో ఐఎన్ఎల్డీ అధికారంలోకి రాబోతుందనే విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపిని హర్యానా గద్దె దించే సమయం ఆసన్నమైందని చెప్పారు. హర్యానాలో వ్యవసాయానికి ఇచ్చే కరెంట్‌పై 35 శాతం ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. అభయ్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేయాలని సూచించారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందని గుర్తు చేశారు. అభయ్ నేతృత్వంలోని ఐఎన్ఎల్డీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే సమయం ఆసన్నమైందని అన్నారు. దేవీలాల్‌ను ఉత్తర భారతీయులే కాదు

మిగతా 2లో



## హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకోవడం లేదు:

హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్ర ప్రభుత్వం ఆపడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కిషన్‌రెడ్డి కలిశారు. తెలంగాణలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో రోడ్డు మార్గాల కనెక్టివిటీని మెరుగుపరచడం, ప్రాజెక్టుల విస్తరణపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అత్యంత వేగవంతంగా సమర్ధవంతంగా పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2015 వరకు రాష్ట్రంలో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారులు ఉండేవని, ఈ పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం డబుల్ అయిందని

మిగతా 2లో

## పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయండి



హైదరాబాద్: మంత్రి పొంగులేటి పేదవాడి సొంతింటి కలను నెరవర్చే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి పొంగులేటి ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మాజిద్‌పూర్ గ్రామ కార్యదర్శిపై లోతైన విచారణ జరపాలని ఆయన

మిగతా 2లో



2

## హద్దుమీరితే కూల్చేయండి

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా..?



అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా%ా% గుర్తింపు లేదా..? అని ప్రశ్నించారు. ప్రజా

మిగతా 2లో

# తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో రైలు..

దీని ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఎల్ అండ్ టీ వైదొలగనుంది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ. 22 వేల కోట్లతో నిర్మించారు. 69 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లతో రూపొందించిన ఈ మొదటి దశ నిత్యం 4 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. అయితే ప్రయాణికుల సంఖ్య తగ్గడం, నిర్వహణ ఖర్చులు పెరగడం వంటి కారణాల వల్ల ఈ ప్రాజెక్టు భారంగా మారిందని ఎల్ అండ్ టీ ఇటీవల తెలిపింది. ఈ నేపథ్యంలో, మెట్రో మొదటి దశను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. హైదరాబాద్ మెట్రోరైల్ మొదటి దశ ప్రాజెక్టు నుంచి %హాడు% తప్పుకుంది. తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో రైల్ రానంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్‌అండ్‌టీ సీఎండీ మధ్య ఒప్పందం కుదిరింది. ఎల్‌అండ్‌టీకి ఉన్న రూ.13వేల కోట్ల అప్పును టేకోవర్ చేసేందుకు తెలంగాణ సర్కార్ ఒకే చెప్పింది. ఎల్‌అండ్‌టీకి ఈక్విటీ కోసం ఒకేసారి పరిష్కారంగా రూ.2,100 కోట్లు నగదు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అయితే మెట్రో రైలు నిర్వహణ నుంచి %హాడు% ఎందుకు తప్పుకుందో తెలుసుకుందాంహైదరాబాద్ మెట్రో 69 కి.మీ.మొదటిదశని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.22 వేల కోట్లతో నిర్మిస్తే 3శాతం ప్రయాణికుల అవసరాలు మాత్రమే తీరుస్తోంది. గతేడాది జూన్‌లో1.38 కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలు సాగితే.. ఈ ఏడాది జూన్‌లో ఆ సంఖ్య 1.24 కోట్లకు తగ్గింది. ప్రధానంగా గుమ్మం నుంచి గమ్యం దాకా%ౄ%అంటే ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీకి సంబంధించి%ౄ%. సరైన ప్రజారవాణా లేకపోవడమే సమస్య. మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ, ప్రభుత్వ సంస్థ హెచ్ఎంఆర్.. అన్ని వేళల్లో, అన్ని స్టేషన్లలో ఈ సదుపాయం కల్పించడంలో విఫలమయ్యాయి. దీంతో నగరంలో కష్టమైనా 71%మంది వ్యక్తిగత వాహనాల్లోనే ప్రయాణిస్తున్నారు. స్టేషన్లలోపార్కింగ్ ఫీజులూ చెల్లిస్తున్నారు. ఆటోల్లో వస్తే ఎక్కువ డబ్బులు చెల్లిస్తున్నారు. మెట్రో ఎక్కడానికి వెళ్లినా, దిగినా ఇదే పరిస్థితి. ఛార్జీ గురించి కాకపోయినా సమయం వృథా అవుతోందంటున్నారు.ఇక మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంతో, మెట్రోకు ప్యాసింజర్లు తగ్గారు. మెట్రోలో ఇదివరకు సెలవురోజుల్లో రోజు మొత్తం రూ.59కే ప్రయాణించే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడం. మెట్రో స్మార్ట్ కార్డులున్నవారికి ప్రయాణ ఛార్జీలో 10శాతం రాయితీ ఉండేది. ఇప్పుడు అది కూడా తొలగించారు. ఇటీవల మెట్రో ఛార్జీలు పెంచగా తక్కువ దూరం ప్రయాణించేవారిపై భారం పడుతోంది. దీనివల్ల 5 శాతం వరకు తగ్గారని అంచనా. ఇక అన్ని స్టేషన్లలో పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, ప్రజారవాణా కొన్ని స్టేషన్లకే, పరిమిత వేళల్లోనే ఉండడం కూడా మెట్రోను దెబ్బతీస్తోంది.మెట్రో రైలు 3 కారిడార్లలో 56 స్టేషన్లున్నాయి. ప్రారంభ స్టేషన్లు..మియాపూర్, నాగోల్, ఎల్బీనగర్, రాయదుర్గం. ఇక ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లు.. అమీర్‌పేట, పరేడ్‌గ్రౌండ్స్, ఎంజీబీఎస్. కూడలి స్టేషన్లు.. మెట్టుగూడ, హైటెక్‌సిటీ స్టేషన్లు. వీటినుంచే ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తున్నారు. వీటినుంచి కాలనీలు, కార్యాలయాలకు చేరుకునేందుకు ఫీడర్‌సర్వీస్‌లు ఉదయం, సాయంత్రమే అందుబాటులో ఉన్నాయి.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సలహాదారు ఎన్.వి.ఎస్. రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎంఏయూడి సెక్రటరీ ఇలంబర్తి, హెచ్ఎంఆర్ఎల్ ఎండి సర్ఫరాజ్ అహ్మద్, సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సిఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ పాల్గొన్నారు. ఎల్ అం డ్ టి గ్రూప్ సిఎండి ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్, సిఎండి సలహాదారు డి. కె. సేన్, ఎల్ అండ్ టి మెట్రో రైల్ ఎండి, సీఈఓ కె.వి.బి.రెడ్డిలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు.దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకుఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ.2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం (%ణవటఱఅఞ్‌అజవ ాాస్త్రతీవవఎవత్%) కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు.2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.

# పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!

అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని పిసిసి అధ్యక్షుడు వెల్లడించారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై చట్టబద్దంగా పోతున్నామని, చాలామంది ఫోన్లు ట్యాపింగ్ చేశారని, వాళ్లు ఓడిపోతారని తెలిసి రెండు రోజుల ముందు అన్ని ఆధారాలు ధ్వంసం చేశారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఎన్నికలకు ముందు 14 రోజుల ఫోన్ ట్యాపింగ్ రికార్డు మాత్రమే తమ దగ్గర ఉందని ఆయన అన్నారు. వాళ్ల గవర్నమెంట్ పడిపోయాక టెలికాం సంస్థలు ఫోన్ రికార్డింగ్ వివరాలను ప్రభుత్వానికి ఇచ్చారని, అలా వాళ్లు దొరికి పోయారని పిసిసి అధ్యక్షుడు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు అని, అందరి వాయిస్ లను రికార్డు చేశారని, తనది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసిందని ఆయన తెలిపారు. తాను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది, జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికిందని పిసిసి అధ్యక్షుడు తెలిపారు.

బిసి రిజర్వేషన్ల జిఓ రెండు రోజుల్లో వస్తుందని, బిసి రిజర్వేషన్ల అంశంపై మరోసారి ముఖ్యమంత్రి మీటింగ్ పెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఏడాది కాలంలో ఎంతో పని చేశామని ఆయన తెలిపారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖీ కార్యక్రమం బాగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం విషయంలో సిబిఐ విచారణ విషయంలో బిజెపికి చిత్త శుద్ధి లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అన్ని అవినీతి ప్రాజెక్టులపై సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. 48 గంటల్లో విచారణ చేస్తామని కిషన్ రెడ్డి అన్నారని, ఇప్పటివరకు దాని గురించి ఆయన మాట్లాడడం లేదన్నారు.

రేవంత్ రెడ్డిది రెడ్డి సామాజికవర్గం అయినప్పటికీ బిసిల కొరకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా, సిఎంగా చూశానని ఆయనలో మార్పు ఏమీ లేదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సిఎంగా ఉంటారని ఆయన తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల గెలుపులో రేవంత్ రెడ్డి పాత్ర ఉందని, బిసి రిజర్వేషన్లపై బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బిసి బిల్లుకు కేంద్ర ఆమోదం తెలపవచ్చని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సిబిఐ విచారణ జరిపితే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు.కవితది ఆస్తుల పంచాయితీ ఉందని, కాంగ్రెస్‌తో కవితకు ఏం సంబంధం ఉందని ఆయన ప్రశ్నించారు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ఆయన అన్నారు. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయ్యిందని, బిఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదని ఆయన అన్నారు. ఏంచూసి బిఆర్ఎస్ ను ప్రజలు ఆదరిస్తారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారని ఆయన ఆరోపించారు.పిసిసి పాదయాత్ర గురించి సిఎం రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారని, కానీ, ఢిల్లీలో అందరి సమక్షంలోనే ఈ పాదయాత్రపై నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదని, కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుందన్నారు.

# హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకోవడం లేదు

చెప్పారు. సుమారు 5 వేల కిలోమీటర్లకు పైగా ఇప్పటికే పూర్తి అయిందని అన్నారు. హైదరాబాద్- శ్రీశైలం మార్గంలో నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్ మెట్రో రైలు ఇప్పటికే నష్టాల్లో నడుస్తోందని, అయితే మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారమైనందున వారే తేల్చుకోవాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రోకు అన్ని రకాలుగా కేంద్ర సహకారం ఉంటుందని అన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో ప్రోయాక్టివ్ వ్యవహరించామని చెప్పారు. మెట్రో విస్తరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి సమంజసంగా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే, ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుందని తెలిపారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటామని చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయని, ఆ అంశం పరిశీలనలో ఉందని స్పష్టం చేశారు.. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), కాంగ్రెస్ పార్టీలకు బిజెపి భయం పట్టుకుందని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌తోనో బిజెపి కలిసే ప్రసక్తే లేదని కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై జరిగిన చర్చలో అసెంబ్లీలో బిజెపి మద్దతుఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణలో అన్ని జాతీయ రహదారులకు అనుసంధానం పెరుగుతోందితెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జాతీయ రహదారులకు అనుసందానం జరుగుతోందని కిషన్‌రెడ్డి చెప్పారు. దీంతో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా హైవేలపై రోడ్డు భద్రత కూడా పెరిగిందన్నారు. నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి సుమారు రూ.30 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అన్నారు. దీనిలో భాగంగా కరీంనగర్‌లో మహదేవ్ పూర్ నుంచి సిరోచ వరకు 17 కిలోమీటర్ల రోడ్డు రూ.163 కోట్లతో చేపట్టనున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లాలో గౌరెల్లి నుంచి వలిగొండ వరకు 42 కిలోమీటర్ల రోడ్డు రూ.690 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అలాగే నకిరేకల్ నుంచి నాగార్జున సాగర్ వరకు 14 కిలోమీటర్ల రోడ్డు రూ.516 కోట్లతో నిర్మాణం, తెలంగాణ ఏపీకి అనుసందానం చేసే కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి సుమారు రూ.1082 కోట్లతో రానున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. ఈ బ్రిడ్జికి కనెక్టివిటీ కోసం రూ.430 కోట్లతో 13 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం మంజూరు అయిందని పేర్కొన్నారు. వరంగల్ తొర్రూర్ నుంచి నెహ్రూ నగర్ వరకు రూ.674 కోట్లతో 69 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆధారాలు లేకుండా అర్థం లేని వ్యాఖ్యలు చేయవద్దని కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.

# పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయండి

అధికారులను ఆదేశించారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా తాండూరు మండలంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతో పాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు ఆయన సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని ఆయన తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. అవినీతికి సంబంధించి పలు సంఘటనలపై మంత్రి పొంగులేటి చేపట్టిన చర్యలు ఇలా ఉన్నాయి.అధికారులు లంచం అడుగుతున్నారని ఓ లబ్ధిదారుడు ఏకంగా పోలీసుస్టేషన్‌లోనే ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై ఫిర్యాదు చేయగా, మరో ఫిర్యాదుదారుడు పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు చేయడం విశేషం. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే%ౄ%సంగారెడ్డి జిల్లా నిజాంపేట, ఏదులతండాకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు అంగోత్ తులసీభాయి హౌసింగ్ కార్పొరేషన్‌లోని కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తన ఇల్లు నిర్మాణం పునాదుల వరకు పూర్తయిందని, అయితే, అంతవరకు ఫొటో తీసి పంపడానికి పంచాయతీ కార్యదర్శి పి. మహబూబ్ అలీ రూ.10 వేల రూపాయలను డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే తాము రూ.5వేలు ఇచ్చామని అయినప్పటికీ ఇంటి పునాదుల ఫొటోను అప్‌లోడ్ చేయలేదని ఫిర్యాదు చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా..?

పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు.2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని, కానీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారని చెప్పారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పేరిట సిఎం అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారని, రేవంత్‌రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టులు చేసిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## కాళేశ్వరంపై సిబిఐ



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజె క్టు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుం ది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సిబిఐ అధి కారులు గురువారం ప్రాథమిక విచారణ ప్రారం భించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై సిబిఐ అధికారులు గురువారం ప్రాథమిక పరిశీలన చేసినట్టు అధికారవర్గాల సమాచారం. ఎన్‌డిఎస్ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) నివేది క ఆధారంగా సిబిఐ అధికారులు ప్రాథమిక ద ర్యాప్తు చేస్తున్నారు. సిబిఐ విచారణలో భాగంగా మాజీ సిఎం కెసిఆర్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్ర భుత్వంలో ఇరిగేషన్, ఫైనాన్స్ మంత్రులుగా పని చేసిన తన్నీరు హరీశ్‌రావు, ఈటల రాజేందర్ ను సిబిఐ అధికారులు విచారించే అవకాశాలు ఉన్నా యి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని రాష్ట్ర ప్రభు త్వం తీవ్రంగా పరిగణించింది. క్రమం లో ఈ కేసుకు సంబంధించిన ప్రాథమిక వివరాలను సిబిఐ సేకరిస్తోంది. కేసుకు విచారణ అర్హత ఉందో, లేదో తేల్చేందుకు సిబిఐ అధికారులు రికార్డులను పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ప్రాథమిక విచారణ అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సిబిఐ విచారణ ప్రారంభించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే దీనిపై విచారణ జరిపిన పీసీ ఘోష్ కమిషన్ కమిషన్ దీనిపై సమగ్ర విచారణకు సిబిఐకి కానీ, సిబిసిఐడిని కానీ అప్పగించాలని సిఫారసు చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వీయ నిర్ణయాలే కారణమని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కాళేశ్వరం కమిషన్ ఎదుట చెప్పిన విషయం తెలిసిందే.

## రాబోయే రోజుల్లో హర్యానాలో ఐఎన్‌ఎల్‌డీ అధికారంలోకి రాబోతుంది

దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రతి రైతు ప్రేమిస్తారని అన్నారు. దేవీలాల్ తన రాజ్యనీతిజ్ఞతతో రైతుల కోసం చాలా చేశారని, దీనిపై దక్షిణభారతంలోనూ చర్చిస్తారని తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మూడు దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఖతార్, మాల్టా, లండన్‌లలో జరగనున్న వేడుకల్లో ఆమె పాల్గొననున్నారు.ఈ పర్యటనలో భాగంగా గురువారం ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ఆమె, హర్యానాలో మాజీ ఉప ప్రధాని దేవిలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీ నుంచి ఖతార్‌కు బయలుదేరి వెళ్లారు. 26న ఖతార్‌లో తెలంగాణ జాగృతి ఖతార్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబురాల్లో పాల్గొంటారు. 27న మల్టాకు చేరుకొని తెలంగాణ జాగృతి మాల్టా శాఖ నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో పాల్గొని, 28న లండన్‌కు చేరుకుంటారు. అక్కడ తెలంగాణ జాగృతి యూకే శాఖ నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారు. కవిత విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సిబిఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది.

## ఎన్నికల ముందు లాలూ ప్రసాద్‌కు ఇంటిపోరు



పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఆర్‌జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు స్వంత ఇంటిపోరు తప్పడం లేదు. ఆయన కుమార్తె రోహిణీ ఆచార్య "రెబెల్"గా ఎదురుతిరిగి తనతండ్రి, సోదరులు తేజస్వియాదవ్, తేజప్రతాప్ యాదవ్, సోదరి మీసా భారతి సూచనలను ఏమాత్రం సోషల్ మీడియాలో ఖాతరు చేయడం లేదు. కాకలు తీరిన రాజకీయ యోధుడు లాలూప్రసాద్ యాదవ్ ఇప్పుడు ఒకేసారి మూడు పోరాటాలు చేయవలసి వస్తుంది. మొదట ఆయన న్యాయ పోరాటాన్ని ఎదుర్కొంటున్నారు . కేంద్ర రైల్వే మంత్రిగాఆయన ఉన్నప్పుడు చోటు చేసుకున్న ఐఆర్‌సిటిసి స్కామ్‌లో వచ్చేనెల తీర్పు ఆయనకు వ్యతిరేకంగా రావచ్చు. రెండోది రాజకీయ యుద్ధం. బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోరులో ఎన్‌డిఎతో ఢీకొని ముఖ్యమంత్రి పీఠంపై తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను కూర్చుండబెట్టడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. మూడోది చాలా నాటకీయంగా ఇంటిపోరునే ఎదుర్కొంటున్నారు.రోహిణీ ఆచార్య తండ్రి లాలూప్రసాద్‌ను కానీ, సోదరులు తేజస్వియాదవ్, తేజ్ ప్రతాప్, సోదరి మీసా భారతి ( లోక్‌సభ ఎంపీ) ని కానీ సోషల్ మీడియాలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తేజస్వియాదవ్ నమ్మకస్తుడైన రాజ్యసభ ఎంపీ సంజయ్ యాదవ్ వల్ల ఈ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రోహిణీ పోటీ చేయాలనుకుంటే సంజయ్ సలహాపై తేజస్వి ఆమెకు ఏమాత్రం మద్దతు ఇవ్వడం లేదని రోహిణీ అనుమానిస్తున్నారు. అంతేకాక తన కుమారుడు తేజస్వియాదవ్‌కు అండగా గట్టిగా నిలబడి కుమార్తెను విస్మరించారు.ప్రస్తుతం ఆమె తన భర్త షంషేర్ సింగ్, దివంగత రచయిత రాహత్ ఇండోరీ అభిప్రాయాలను, మీడియా సంస్థలను విశ్వసిస్తున్నారు. ఎవరైనా తన కిడ్నీని తండ్రి లాలూకు దానం చేయలేదని నిరూపిస్తే రాజకీయ, ప్రజాజీవితం నుంచి తప్పుకుంటానని ఆమె సవాలు విసురుతున్నారు. కుటుంబంలో తలెత్తిన విభేదాలకు ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

## త్వరలో ట్రంప్-మోడీ భేటీ!



న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోడీ మధ్య అత్యంత సానుకూల అనుబంధం ఉందని, వచ్చే క్వాడ్ సదస్సులో ఇద్దరూ భేటీ అవుతారని అమెరికా విదేశాంగ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. 2026 ప్రారంభంలో భారత్‌లో క్వాడ్ సదస్సు జరిగే అవకాశం ఉంది. ఈ సదస్సులో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల అధినేతలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ నిర్ణయించింది. అమెరికా భారత్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ అత్యంత ఉత్పాదకతతో ఉంటున్నాయని, సానుకూల ఫలితాలు కొనసాగుతాయన్న ఆశాభావం వెలిబుచ్చారు. తమలో విభేదాలున్నా గత కొన్ని వారాలుగా తొలగిపోయాయని, ఇక వాణిజ్యం, రష్యా నుంచి చమురు కొనుగోలు తదితర అంశాల్లో నెలకొన్న బేధాలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

## వికారాబాద్ జిల్లా తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దివ్యకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి దివ్యకు ఎక్సైజ్ ఉద్యోగం వచ్చింది. పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించగలమని గ్రామీణ ప్రాంత మహిళలు కూడా ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చుని ధనసిరి దివ్య నిరూపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దనసిరి ప్రకాష్ కూతురు దివ్య కు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం సాధించింది. దీంతో విద్యావంతులు,
మేధావులు దివ్య కు అభినందనలు తెలుపుతున్నారు. దివ్య ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలి, తల్లిదండ్రుల కలలను సాకారం చేసినందుకు దివ్య ను, తల్లిదండ్రులను విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ ప్రముఖుల నుండి అభినందనలు వెలువడుతున్నాయి.

## వికారాబాద్ జిల్లా-నవాబ్ పేట్ మండలం పులుమామిడి గ్రామంలో మాజీ జడ్పీటీసీ మాణిక్ రెడ్డి గారికి నివాళి





సత్యమేవ జాయతే-వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్:నవాబ్ పేట్ మండలం పులుమామిడి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ ఎస్. మాణిక్ రెడ్డి గారు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంలో, గురువారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు పాల్గొన్నారు.మాణిక్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలి సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి .



సత్యమేవ జయతే మోమిన్ పెట్ : స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారము మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ని రైతు వేదికలో స్వచ్ఛతపై ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ తెలంగాణ ధ్యేయంగా గ్రామ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో స్వచ్ఛత అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. గ్రామ ప్రగతి ద్వారా టేకులపల్లి గ్రామాన్ని వందశాతం స్వచ్ఛతను సాధించాల న్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తను విభజించి చెత్త సేకరణ వాహనాలకు అందించాలన్నారు. ఎవరైనా చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామన్నారు. గ్రామాల్లో యువత ముందుకు వచ్చి మరి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు రోడ్లు మురుగు కాలువలు మంచినీటి ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి. కారోబార్ నరసింహులు. అంగన్వాడి ఆశ వర్కర్లు. పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు. పాల్గొన్నారు

# అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ దుందిగల్ మున్సిపాలిటీ...!




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, సత్యమేవ జయతే ప్రతినిధి :- దుందిగల్ మున్సిపాలిటీ అవినీతి అక్రమాలకు కేర్ఆఫ్అడ్రస్ గా మారిందని స్థానిక సామాజికవేత్తలు బలంగా ఆరోపిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ విభాగంలోని చైన్మెన్లు,న్యాక్ ఇంజనీర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రభుత్వ జీతాలు పొందుతూ ప్రైవేట్ అక్రమ నిర్మాణదారులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తూ అందినకాడికి రెండు చేతుల దండుకుంటున్నారనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. దానికి నిలువెత్తు నిదర్శనమే మున్సిపల్ పరిధిలో అడుగడుగునా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు అంటూ సూచిస్తున్నారు. అడిగినంత ఇస్తే అన్నీ మేమే చూసుకుంటామంటూ అక్రమ నిర్మాణదారులతో బేరం కుదుర్చుకొని అందిన కాడికి దండుకుంటున్నారనే
ఆరోపణలు వున్నాయి. వారికి ముడుపులు ముడితే చాలు ఎలాంటి అక్రమమైన సక్రమమైపోతుందని, పర్మిషన్లకు పాతరేస్తూ, నిబంధనలకు నీళ్ళొదులుతారని పలువురు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే జీతబత్యాలు సరిపోనట్టు అక్రమ నిర్మాణదారుల వద్ద అడ్డంగా దోచుకుంటున్నారంటూ విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై మీడియాలో ఎలాంటి కథనాలు వచ్చినా అంతా మేం చూసుకుంటాం మీరు భయపడాల్సిన అవసరం లేదంటూ అక్రమ నిర్మాణదారులకు భరోసా కల్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే అక్రమ నిర్మాణాలపై పలు వార్తాపత్రికల్లో, టీవీ ఛానెల్లల్లో వార్త కథనాలు వెలువడుతున్నా స్పందించకుండా, కళ్ళున్న కబోదుల్లా నటిస్తూ ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకుండా, దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా కుర్చీలకే పరిమితమై, ప్రభుత్వం ద్వారా వచ్చే జీతాలను పందికొక్కుల మేస్తూ అక్రమ నిర్మాణదారులను అడ్డంగా దోచుకుంటున్నారని విమర్శిస్తున్నారు. కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అందిన కాడికి అక్రమ సొమ్మును దండుకుంటూ అక్రమ ఆస్తులను కూడబెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాల ద్వారా వచ్చే అవినీతి సొమ్మును దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందంగా ఇక్కడి కొందరు అవినీతి అధికారులు,స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు వాటాలేసి మరి పంచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టి ఇక్కడ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డా దుండిగల్ మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న వారిపై ఏసీబీ దాడులు జరిపి వీరి అవినీతి సొమ్మును కక్కించి వారి బండారం బయటపెట్టాలని, ఇక్కడి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు, పలువురు సామాజికవేత్తలు కోరుతున్నారు.

## నవాబుపేట రహదారి సమస్యలతో ప్రజల ఆవేదన

సత్యమేవ జాయతే-వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్:నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్, అత్తాపూర్, చించల్‌పేట్ గ్రామాల ప్రజలు తీవ్రమైన రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిట్టిగిద్ద రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి వద్ద రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వర్షం కురిసినా, పొడి కాలంలోనూ వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ మార్గం ద్వారానే పులుమామిడి-నవాబుపేట కేంద్రాలకు చేరుకోవాల్సి ఉండటంతో ప్రతిరోజూ ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా వాహనాలు గంటల తరబడి ఇరుక్కుపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు మండిపడి మాట్లాడుతూ– "మేము పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన రాలేదు.రాకపోకలకు ఒక్కటే మార్గం ఉండటంతో మాకు నరకయాతన తప్పడం లేదు. వెంటనే రహదారి మరమ్మతులు చేసి శాశ్వత సౌకర్యం కల్పించాలి" అని విజ్ఞప్తి చేశారు.



ప్రజలు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత శాఖలను వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## గంజాయి గుట్టు రట్టు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ - జిల్లా ఎస్ పి కె. నారాయణ రెడ్డి

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా మరియు టీమ్ అధికారులు తాండూరు పట్టణంలో గంజాయి రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు తేదీ 25.09.2025 మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో తనిఖీ లు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాకు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి ని పట్టుకోవడం జరిగింది.

ఈ తనిఖీ లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గి జిల్లా, సేడ%శీ% పట్టణానికి చెందిన 29 సంవత్సరాల వ్యక్తి ఖాసిమ్ పటేల్ అలియాస్ ఖాసిమ్ తండ్రి హస్సన్ పటేల్, కర్ణాటక నుండి రైలు ద్వారా తాండూర్ కి గంజాయి రవాణా చేస్తూ దొరకడం జరిగింది.పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 గ్రాములు డ్రై గంజాయిని పోలీసులు స్వాదినం చేసుకోవడం జరిగింది.పట్టుబడిన నిందితున్ని, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు తాండూర్ పోలీసు స్టేషన్ లో న్ డి పి ఎస్ చట్టం సెక్షన్ 42(2) ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింధి. అ దే వి ధ ం గా గంజాయి పెంపకం, రవాణా మరియు అమ్మకం లాంటి చర్యలకు సంబందించిన సమాచారం తెలిస్తే సమీప పోలీసు స్టేషన్ లో తెలపాలని జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి సూచించారు.ఈ గంజాయి ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా




అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇటువంటి చట్ట వ్యతిరేఖ మాదక ద్రవ్యాల రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిచడం జరిగింది.

## బాసర వద్ద గోదావరి ఉగ్రరూపం

సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద నీరు చేరడంతో బాసర వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం వేగంగా పెరగడంతో పుష్కర ఘాట్లు పూర్తిగా మునిగిపోయాయి.
భారీగా వస్తున్న వరద కారణంగా బాసర సరస్వతీ దేవి ఆలయం సమీపంలోని పలు హోటల్లు, లాడ్జీల చుట్టూ వరద నీరు చేరింది. ఆలయం నుంచి గోదావరి ఘాట్లకు వెళ్లే దారి పూర్తిగా మునిగిపోవడంతో భక్తులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులను పోలీసులు, అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, గోదావరి ఒడ్డునకు వెళ్లరాదని సూచించారు. అవసరమైతే పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు



తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు రెవెన్యూ, పోలీసు శాఖలు వెల్లడించాయి. స్థానికులు మాట్లాడుతూ, ఈ స్థాయిలో గోదావరి ఉధృతి చాలా అరుదుగా కనిపిస్తుందని, రాత్రి వేళల్లో ప్రవాహం మరింత పెరుగుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వరద పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిశితంగా పర్యవేక్షిస్తోంది. ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సత్యమేవ జయతే

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

## పలు శుభకార్యాలలో

## పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి.






సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు నర్సాపూర్ నియోజకవర్గంలో పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.నర్సాపూర్ పట్టణంలో మహా బాస్కెట్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం ఆనందకరమని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి ఇవి దోహదం చేస్తాయని తెలిపారు.అలాగే శివ్వంపేట మండలం గోమారం, శభాష్‌పల్లి గ్రామాలలో జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నపిల్లలు దేవత

## ప్రతిరూపాలు: గడ్డం. అనన్య...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..దేవిశరన్నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు . గడ్డం. ప్రసాద్ కుమార్ కుమార్తె కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గడ్డం. అనన్య దుర్గామాత అమ్మవారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారులకు భోజన తాంబులాలు అందించడం జరిగింది ఈ సందర్భంగా చిన్నారులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## యువకుడిపై కత్తితో దాడి..!

### కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని తండ్రి ఘాతుకం

### దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు యాలాల పోలీసులకు

### పరస్పరం ఫిర్యాదులు..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లాతాండూరు, యాలాల : ఎవరు లేని సమయంలో తన కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని ఓ యువకుడి పై తండ్రి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో యువకుడు తలకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి.ఈ సంఘటన తాండూరు నియోజకవర్గం యాలాల మండలం బెన్నూరు గ్రామంలో చోటు చేసుకుంది. యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అమృతప్ప అదే గ్రామానికి చెందిన మల్లప్ప కూతురు(మైనర్ బాలిక)తో బుధవారం రాత్రి ఎవరు లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో మల్లప్ప కత్తితో అమృతప్పపై కత్తితో దాడి చేశాడు. ఈక్రమంలో అమృతప్ప తలకు, చేతికి గాయాలయ్యాయి.అమృతప్ప తృటిలో తప్పించుకున్నాడు. గాయాలతో చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా తమ కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని అమృతప్పపై ఫోక్సో కేసు పెట్టాలని బాలిక తండ్రి మల్లప్ప యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తనపై కత్తితో దాడి చేసిన మల్లప్పపై చర్యలు తీసుకోవాలని బాధిత యువకుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తులు జరుపుతున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# నేటివ్ ఇండియన్స్ ఫోరం పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శిగా పాలడుగు జ్ఞానేశ్వర్ నియామకం



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : నేటివ్ ఇండియన్స్ ఫోరం (ఎన్ఐఎఫ్) పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ముక్తపుర్ గ్రామానికి చెందిన యువ పర్యావరణ సేవకుడు పాలడుగు జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ శు క్రవారం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం జ్ఞానేశ్వర్ చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని అభినందించారు. గత 11 ఏళ్లుగా పచ్చదనం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఆయన, "ఒక కోటి మొక్కలు నాటే వరకు చెప్పులు వేసుకోను" అనే ప్రతిజ్ఞ చేసి ఇప్పటివరకు మూడున్నర లక్షల మొక్కలు నాటి వాటిని సంరక్షణలో ఉంచారని వివరించారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ, గాలి నాణ్యత మెరుగుదల, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడంలో జ్ఞానేశ్వర్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, పచ్చదనం పెంపుదలే తన జీవిత ధ్యేయమని, ప్రతి ఇంటా ఒక చెట్టు %-% ప్రతి గ్రామంలో ఒక వనం అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. కాలుష్యం వల్ల మన ఆరోగ్యం, జీవావరణం నాశనమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలని, వృక్ష సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ నియామకం ద్వారా తనపై పడిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, దేశవ్యాప్తంగా వృక్షారోపణ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి పచ్చదనం విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఎఫ్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జ్ఞానేశ్వర్ నియామకంపై భవిష్యత్‌లో ఆయన మరిన్ని పర్యావరణ సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

# గుంతపల్లిలో స్వచ్ఛత హి సేవ-2025 కార్యక్రమం

సత్యమేవ జయతే - కొండాపూర్ కొండాపూర్ : దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవ %-% 2025 కార్యక్రమం లో భాగంగా గురువారం అన్ని గ్రామ పంచాయతీలలో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "స్వచ్ఛతే మానవహారం" అనే నినాదంతో, "ఏక్ దిన్ %-% ఏక్ గంట %-% ఏక్ సాథ్" పిలుపుతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గుంతపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని వీధులు, పాఠశాల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద చెత్తను తొలగించి పరిశుభ్ర వాతావరణం నెలకొల్పారు.కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, అదనపు ప్రోగ్రామ్ అధికారి వీరప్ప, పంచాయతీ కార్యదర్శి లావణ్య, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ పరిశు భ్రత మన ఆరోగ్యానికి పునాది అని, ప్రతి కుటుంబం తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాలలో తరచుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.గ్రామస్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తూ,





## తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలి:

### వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే

### మెతుకు ఆనంద్..


. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..గురువారం మైటి ఫంక్షన్ హాల్ లో కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ...బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.అన్నారు.బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక, సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియ.పూలు, ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది మనమంతా ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి. మహిళ తన జీవితంలో ఆనందం, వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుంది.తెలంగాణ ప్రజలకు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అట్లాంటి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం ఎంత వరకు సమంజసం? ఇందిరమ్మ కు





# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కే మహేష్ రెడ్డి...

. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా భీష్మసేన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి పూజ మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి కుమారుడు నిర్వహించిన పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, పరిగి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కే మహేష్ రెడ్డి కోరుకున్నారు..



సత్యమేవ జయతే

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

## వికారాబాద్ జిల్లాలో విద్యుత్ షాక్ తో మేకల కాపరి మృతి.



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మండల పరిధిలోని రాళ్ల చిట్టెంపల్లి గ్రామంలో మేకల కాపరి విద్యుత్ షాక్ తొ మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన రాము 35 మేకల కాపరి మేకల మేపుతూ పొలం అంచులకు వెళ్ళాడు ఈ క్రమంలో అడవి పందులను అడ్డుకునేందుకు ఓ రైతు విద్యుత్తు తీగలను కట్టాడు. మేకల కాపరి చూసుకోకుండా ఆయన తీగల తాకి అక్కడక్కడ మృతి చెందాడు రాము తొ పాటు ఒక మేక కూడా మృతి చెందిన ట్లు తెలిపారు .

## హనుమకొండలో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




సత్యమేవ జయతే – హనుమకొండ :హనుమకొండ : హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది భారత సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రధాన సమాచార కమిషనర్, ఇతర సమాచార కమిషనర్ల నియామకానికి సిఫారసులు చేసే కమిటీ. ఈ కమిటీలో ప్రధానంగా కేంద్ర పాలకులు, ముఖ్యమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు మొదలైనవారు సభ్యులుగా ఉంటారన్నారు. ప్రధానమంత్రి కమిటీ చైర్మన్‌గా ఉంటారని, తదితరులు సభ్యులుగా ఇందులో ఉంటారని, ఈ కమిటీ ప్రభుత్వ సమాచార కమిషనర్లను నియమించి, సమగ్ర పర్యవేక్షణ చేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ఉపఅధ్యక్షులు గోపినాథ్ కట్టేకోల, మీసాల విజయ్ జనగాని నాగరాజ్, కొంగటి రాజ్‌కుమార్, పల్లంకొండ విజయ్‌సూర్య, పెరుమాండ్ల రవి, పసునూటి కుమార్‌స్వామి, పోడేటి శివ, బైరగోని ధనుష్, కాశబోయిన అరవింద్, మస్కా అన్వేష్ గోల్కొండ రజనీకాంత్, జన్ను సదానందం, కుమ్మరి కుమార్‌స్వామి, తుపాకుల దశరథం, కోవరాజు సాగర్, ఎర్రోళ్ల సతీష్ పాల్గొన్నారు. అక్టోబర్ 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

## దసరా సందర్భంగా టీజిఎస్ఆర్టీసీ ప్రత్యేక లక్కీడ్రా పథకం..పరిగి డిపో మేనేజర్ శ్రీ కె.కృష్ణమూర్తి...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ జి ఎస్ ఆర్ టీ సీ) ప్రత్యేక లక్కీ డ్రా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు పరిగి డిపో మేనేజర్ శ్రీ కె. కృష్ణమూర్తి గారు ప్రకటించారు. ఈ పథకం ఈ నెల 27వ తేదీ నుండి అక్టోబర్ 6వ తేదీ వరకు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.
డీలక్స్, సూపర్ లగ్జరీ, హైటెక్ వంటి బస్సులలో ప్రయాణించే యాత్రికులు మాత్రమే ఈ లక్కీ డ్రాకు అర్హులు అవుతారని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ టికెట్ వెనుక భాగంలో పేరు, ఫోన్ నంబర్, చిరునామా రాసి పరిగి బస్టాండ్ లేదా మహాత్మా గాంధీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్‌లో వేసి పాల్గొనవచ్చని సూచించారు.
ఈ లక్కీ డ్రా అక్టోబర్ 8న సాయంత్రం 4 గంటలకు మీడియా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించబడనుందని తెలిపారు. ఈ డ్రా ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసి, వారికి చెక్కుల రూపంలో బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు.
మొదటి బహుమతి రూ.25,000, రెండో బహుమతి రూ.15,000, మూడో బహుమతి రూ.10,000గా నిర్ణయించబడినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక లక్కీ డ్రా పథకంలో ప్రతి ప్రయాణికుడు చురుకుగా పాలుపంచుకుని, టీజిఎస్ఆర్టీసీ అందిస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పరిగి డిపో మేనేజర్ శ్రీ కె. కృష్ణమూర్తి గారు కోరారు..

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం గట్టుప్పల్ తాసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం గుర్తించిన స్థలం అణువుగా లేనందున మరో స్థలాన్ని వెంటనే గుర్తించి మ్యాప్‌తో సహా సమర్పించాలని చండూర్ ఆర్డీఓ శ్రీదేవిని ఆదేశించారు. స్థలం గుర్తింపు తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీఓ శ్రీదేవి, తాసీల్దార్ రాములు, ఎంపీడీఓ వరలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్ %-% భైంసా రూరల్ సీఐ నైలు నాయక్

సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : సమాజంలో నేరాలను నియంత్రించడంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించి, అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భైంసా రూరల్ సీఐ నైలు నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు గురువారం కుభీర్ మండలం నిగ్వా గ్రామంలో కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 120 బైకులు, 4 ఆటోలు సీజ్ చేయగా, సరైన పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై జరిమానాలు విధించారు.
ఈ సందర్భంగా సీఐ నైలు నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం, సైబర్ క్రైమ్ ముప్పు, గ్రామాల్లోకి వచ్చే అనుమానితుల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని



సూచించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంగా ఉంటూ శాంతియుత వాతావరణం నెలకొల్పితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంచెట్టి లక్ష్మిరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దొంతుల దేవిదాస్, దత్తు పటేల్, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్‌టీపీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ ఘన విజయం..

**కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీకి చుక్కెదురు**

**- 35 ఏళ్ల తర్వాత గుర్తింపు సంఘంగా బీఎంఎస్**

**- వడ్డేపల్లి వర్సెస్ బాబర్‌గా సాగిన ఎన్నికలు..**

**చక్రం తిప్పిన ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్**

సత్యమేవ జయతే – గోదావరిఖని గోదావరిఖని : రామగుండం ఎన్‌టీపీసీ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ అనూహ్యంగా విజయం సాధించింది. ఎన్‌టీపీసీ ఎన్నికల్లో ఎప్పుడైనా తమదే విజయం అంటూ విర్రవీగిన అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీకి ఈసారి చుక్కెదురైంది. గడిచిన ఆరు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఐఎన్టియూసికి ఈసారి ఉద్యోగులు షాక్ ఇచ్చారు. పెద్దగా ఓటు బ్యాంకు లేని బీఎంఎస్ యూనియన్ ఈసారి అన్యుహంగా విజయం సాధించింది. ఎన్నికల్లో బీఎంఎస్ కు 102 ఓట్ల లభించగా కాంగ్రెస్ ఐఎన్టియూసికి 94 ఓట్లు లభించాయి. సీఐటీయూకి 12 ఓట్లు మాత్రమే లభించాయి. ఎన్‌టీపీసీలో గతంలో ఉద్యోగగా పనిచేసి బీఎంఎస్ కు నాయకత్వం వహించిన వడ్డేపల్లి



రామచందర్ ప్రస్తుతం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కొనసాగుతుండడం ఈ ప్రాంతంపై ఆయనకు పూర్తిగా పట్టు ఉండడం ఎన్‌టీపీసీ ఎన్నికలను ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షించి గెలుపు సాధించే విధంగా ప్రయత్నాలు చేశాడు. ఎన్‌బీసీ మెంబర్ గా ఉన్న ఐఎన్టియూసి సీనియర్ నాయకుడు బాబర్ సలీం పాషా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకొని ముందుకు సాగాడు. ఒక దశలో ఎన్నికలు బాబర్ వర్సెస్ వడ్డేపెల్లిగానే సాగాయి. ఎట్టకేలకు 35 సంవత్సరాల తర్వాత బీఎంఎస్ రామగుండం ఎన్‌టీపీసీలో విజయకేతనం ఎగురవేసింది. రామగుండం ఎన్‌టీపీసీలో జూనియర్ కార్మికులుగా ఉన్న ఉద్యోగులు బీఎంఎస్ కు అనుకూలంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. కేవలం 8 ఓట్ల తేడాతో అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ పై బీఎంఎస్ విజయం సాధించినప్పటికీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత స్పష్టంగా వ్యక్తమైంది.

## సర్కార్ మితిమీరిన జోక్యంతో సింగరేణి కార్మికులకు తీవ్ర నష్టం

సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : సింగరేణి వార్షిక లాభాల వాటా విషయంలో ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేశాయని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీవీకే 5లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు రూ.6,400 కోట్లు నికరంగా సంస్థకు రాగా రూ.4 వేల కోట్లు సంస్థ అభివృద్ధికై పక్కన పెట్టడం రాజకీయ కుట్రనే అన్నారు. లాభాల వాటాల్లో మిగిలిన రూ.2,360 కోట్ల నుండి కార్మికులకు 34 శాతం వాటాగా రూ.819 కోట్లు ప్రకటించారు. గతేడాది కన్నా ఈ సంవత్సరం అధిక లాభాలు వచ్చినా సరే కార్మికులకు మాత్రం పంచిన వాటా తగ్గిందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు, దీన్ని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

– కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం

కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రూ.10 వేలు ఇవ్వాలి. వారికి రూ.5,500 ఇచ్చి అవమానపరిచారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు వేడుకుంటున్న ప్రధాన సమస్యలు పేర్క్ పై ట్యాక్స్ యాజమాన్యమే భరించాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి రూ.20 లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని,



మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమొరాండంలు ఇచ్చినా కానీ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనట్లు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఏఐటీయూసీ చేస్తున్న పోరాటాలు చూసి ఆకర్షితులు అవుతున్న యువ కార్మికులు యూనియన్ లో చేరుతున్నారని ఈ రోజు పీవీకే5 లో అమన్ అనే ఫిట్టర్ ను బ్రాంచ్ కార్యదర్శి కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించినట్లు తెలిపారు. సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరాస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు, పీవీకే5 పిట్ కార్యదర్శి హుమాయూన్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయినా శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, సీనియర్ నాయకులు కుర్రు రమేష్, భుక్య రమేష్, సాయి పవన్, రామచందర్, కుమారకృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్

సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ ఇంజినీర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏసీబీ వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏఈ రమేష్ హనుమకొండ జిల్లా విద్యా శాఖ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్నాడు. కాగా, గురువారం హనుమకొండ అదాలత్‌లోని జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఇంజనీర్ విభాగం ఆఫీసులో కొడకండ్లలోని స్కూల్ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి రూ.8 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



గతంలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణ పనుల బిల్లుల కోసం కాంట్రాక్టర్‌ను ఏఈ రూ.18 వేలు డిమాండ్ చేయగా రూ10 వేలు ఇచ్చాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపా

సత్యమేవ జయతే



## సేంద్రియ పద్ధతులను అనుసరించాలి.. పత్తి రైతులకు అవగాహన కార్యక్రమం



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ముంగిస పల్లి, పెద్ద ఆరేపల్లి గ్రామాల్లో భారత నవ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పత్తి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రైతులకు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు. వావిలకు కషాయం పిచికారీ చేయడం వలన పచ్చదోమ, పెనుబంక, తెల్లదోమ వంటి రసంపీల్చే పురుగులు నశిస్తాయని తెలిపారు. అదేవిధంగా అగ్నియస్త్రం వాడకంపై వివరించి, వావిలకు తయారీ విధానం చూపించారు.

పత్తిలో వచ్చే గులాబీ పురుగును నివారించడానికి లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, అంతర పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఎర పంటలుగా బంతి, ఆముదం వేసుకోవడం ద్వారా పంట దిగుబడిని పెంచుకోవచ్చని వివరించారు.

ఈ సందర్భంగా మహిళలు వ్యవసాయంతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని మారి సంస్థ ప్రతినిధులు సూచించారు. పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ తో పాటు ఫీల్డ్ ఫెసిలిటేటర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన




సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : గిరిజన వసతి గృహంలో పనిచేస్తున్న డైలీ వేజ్ అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వర్కర్స్ యూనియన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాములు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వసతి గృహాల్లో పని చేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజన వసతి గృహాల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ వర్కర్లకు గత 7, 8 నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. జీతాలు రాక పోవడంతో జీవనం గడవడం కష్టంగా మారిందని తెలిపారు.

పే స్కేల్ కూడా అమలుచేయాలన్నారు. ప్రమాద బీమా రూ.10లక్షలు అందించాలన్నారు. రిటైర్డ్ బెన్ఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో వేతనాలు చెల్లించాలని సూచించారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని వారు కోరారు. జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు, మా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం డీటీడీవో కమలాకర్‌రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు శ్రీనివాస్, రాజు, సుమిత్ర, తారాబాయ్, లక్ష్మీ, పెద్ద రాములు, మంగమ్మ, శోభ, పద్మమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని ధర్నా




సత్యమేవ జయతే – చర్లపల్లి చర్లపల్లి : చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌ల కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు రవాణా, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ప్రజా రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

రైల్వే స్టేషన్‌కు ఫలక్‌నామా, మేడ్చల్, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్‌ల నుంచి ఎంఎంటీఎస్ రైలులు నడిచే విధంగా చర్యలు తీసుకొవాలని, ఎంఎంటీఎస్ రాకపోకలకు ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, మెట్రో రైలు విస్తరణ పనులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటి రవి, యాదగిరిరావు, శంకర్, సబిత, యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, సోమయ్యచారి, శరత్, గణేశ్, ఎమ్మెస్.రావు, సఫీయా, దుర్గయ్య, జీవీ.రావు, లీలావతి, నర్సింగ్‌రావు, ప్రభాకర్, ఆశోక్, మణికంఠ, నర్సింహ్మా, ఆదామ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్ష సూచన వెలువడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పలు జిల్లాలకు భారీ నుంచి అతిభారీ వర్షాల హెచ్చరిక జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఉత్తర, దానిని ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది పశ్చిమ దిశగా ప్రయాణిస్తూ, శుక్రవారానికి వాయుగుండంగా మారనుందని పేర్కొన్నారు. శనివారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. దీని ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రైతు సంఘం మండల మహాసభకు హాజరై మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రైవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు.

వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. ఆగస్టు 25, 28 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకారాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటుందని అన్నారు.




దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్యా చందు నాయక్, మండల నాయకులు బెల్లంకొండ వెంకటేష్, ఎడబోయిన రవీందర్ రెడ్డి, రావుల రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య బోడపట్ల బాలరాజు, మిల్లపురం ఎల్లయ్య, ముచ్చన్నపల్లి కుమార్ నడిగొట్టు నర్సింహులు, ఉప్పల గాలయ్య, గుడికందుల కనకయ్య, చొక్కం సులోచన, బాదెంగుల బాలరాములు, గజ్వెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను కేంద్రం, రాష్ట్రానికి తీసుకెళ్తా-చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




సత్యమేవ జయతే-వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, రాకంచర్ల గ్రామంట్రిపుల్ ఆర్ (ఆర్.ఆర్.ఆర్) రోడ్ అలైన్మెంట్ వ్యవహారం పై రైతులలో ఆందోళన తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాకంచర్ల గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. రైతుల సభలో మాట్లాడుతూ ఆయన–"రైతుల ఆవేదన నాకు బాగా అర్థమైంది. మీ అభిప్రాయాలను, సమస్యలను నేను స్వయంగా కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలియజేస్తాను. రైతులకు నష్టం జరగకుండా చూడాలని వారిని కోరుతాను" అని హామీ ఇచ్చారు. రైతులు ఈ సభలో తమ సమస్యలను వివరించారు. కొత్త అలైన్మెంట్ కారణంగా చిన్న రైతులు భూములు కోల్పోతున్నారని, సాగు భూమి లేకపోతే జీవనాధారం దెబ్బతింటుందని వాపోయారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులకు ధైర్యం చెబుతూ–"రైతుల సమస్యలు నాకు పూర్తిగా అర్థమయ్యాయి. అన్యాయం జరగకుండా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలంలోని చిట్టిగిద్ద, చించల్‌పేట్, దాత్తాపూర్, వట్టిమీనేపల్లి, యావపూర్ గ్రామాల ఆర్.ఆర్.ఆర్ బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర్లకు సిటీ బస్సులు!

**- పండుగ ప్రయాణాలకు నగరం నుంచి వెయ్యి బస్సులు**

**- ఇప్పటికే గ్రేటర్‌వాసుల ప్రయాణానికి సరిపోని సర్వీసులు**

**- సిటీ ప్రయాణికులకు తప్పని తిప్పలు**




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నగర జనాభాకు అనుగుణంగా సరిపడా బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే.. ఉన్న సర్వీసులను పండుగ ప్రయాణాలకు కేటాయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిటీ బస్సులకు స్పెషల్ బస్సుల బోర్డులు తగిలిస్తూ.. ఇక్కడి బస్సుల్లో కోత విధిస్తున్నారు. సుమారు వెయ్యి సిటీ బస్సులను పండుగ ప్రయాణాలకు కేటాయించేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది.

ఇప్పటికే 200 సర్వీసులు పండుగ ప్రయాణాల్లో ట్రిప్పులు చేస్తున్నాయి. సాధారణంగా గ్రేటర్‌లో కోటి జనాభాకు కేవలం 2,800 బస్సులు మాత్రమే ఉన్నాయి. సుమారు 7వేల బస్సులు అవసరం ఉందని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు. ఇటీవల మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో రోజువారీ ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. బస్సులు ప్రయాణికులతో రద్దీని తలపిస్తున్నాయి. గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ నడుపుతున్న సిటీ బస్సుల్లో రోజు 24 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో సుమారు 16 లక్షల మంది మహిళా ప్రయాణికులే ఉంటున్నారు. రద్దీ రెట్టింపైనా అధికారులు అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెలవు రోజుల్లో కూడా బస్సుల రాకపోకలను పరిమితం చేస్తున్నారు. రద్దీ ఉన్నప్పటికీ బస్సులను కేటాయించడం లేదు. సాధారణ రోజుల్లో రాత్రి 9 తర్వాత బస్సుల సంఖ్య తగ్గిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు రెట్టింపు డబ్బులు చెల్లించి ఆటోలను, ట్యాక్సీలను ఆశ్రయిస్తున్నారు.


ఇటువంటి పరిస్థితులు 2,800 బస్సులు నడుస్తున్నప్పుడే ఉండగా, ఇప్పుడు ఇందులో వెయ్యి బస్సులను పండుగ ప్రయాణాలకు కేటాయిస్తే నగర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రకాశ్ అనే ప్రయాణికుడు చెప్పాడు. హాస్టల్, విద్యాసంస్థలు, విద్యార్థులంతా కలిసి బస్సులను పండుగ ప్రయాణాలకు వినియోగించుకోవాలని ఆర్టీసీ సూచించినా.. పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రాంతాల వారీగా నంబర్లను సూచించినప్పటికీ ఫోన్ చేస్తే ఆర్టీసీ సిబ్బంది ఎత్తడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. బస్సుల సంఖ్య పెంచాల్సిందిగా ఆర్టీసీకి ప్రయాణికులు ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా ప్రయోజనం ఉండటం లేదని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## కొత్త మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తుల స్వీకరణ.. కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి..



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు

## రేడియల్ రోడ్ భూబాధితులకు అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండలంలోని రేడియల్ రోడ్ భూ బాధితులు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు అనంతరం భూ బాధితులు మాట్లాడుతూ రేడియల్ రోడ్డుకు సంబంధించిన అధికారితో మాట్లాడి ప్లానింగ్ ను మార్చాలని ఎమ్మెల్యేకు వివరించారు అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా చూడడం జరుగుతుందని భరోసా కల్పించారు. భూబాధితుల సమస్యలను క్షున్నంగా పరిశీలించి అధికారులతో సమన్వయం చేసి సమస్య పరిష్కారంనికి తీసుకువస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. బాధితులకు హామీ ఇచ్చారు.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# ఉపాధ్యాయులకు టెట్ ని'బంధనలు'

వెంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లుంది విద్యా హక్కు చట్టం అమలుపై సుప్రీంకోర్టు తీర్పు. విద్యా హక్కు చట్టం- 2009 సెక్షన్ 23(1) ఆధారంగా జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సిటిఇ) 23-ఆగస్టు, -2010 నోటిఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసింది. టెట్ అంశం పై 'అంజుమన్ ఇషాత్-ఎ-తలీమ్ ట్రస్ట్ %జం% స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర %డ% అర్స్' కేసు విషయంలో జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ ఉపాధ్యాయులుగా నియమించబడ్డ వారు ప్రస్తుతం సర్వీస్ కొనసాగించాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిందేనని ఇటీవల తీర్పునిచ్చింది. ఈ తీర్పు నేపథ్యంలో దేశవ్యాప్తంగా 25 లక్షలమంది ఉపాధ్యాయులు, తెలంగాణలో 70 వేలమంది ఉపాధ్యాయులు, ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1.5 లక్షల మంది ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని ఉంది. ఎప్పుడో 20, 25 సంవత్సరాల క్రితం పాఠశాల ఉపాధ్యాయులుగా నియమించబడ్డ వారు ప్రస్తుతం సర్వీసు కొనసాగించాలన్నా, పదోన్నతి పొందాలన్నా ఈ వయసులో టెట్‌రాసి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమవుతుందా?. ఐదు సంవత్సరాలు కన్నా ఎక్కువ సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలన్నా, ఐదు సంవత్సరాలకు తక్కువ సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలన్నా టెట్‌లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 15 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం 2012 డిఎస్‌సి, 2017 టిఆర్‌టి, 2024 టిఆర్‌టి ద్వారా నియామకమైన సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ అర్హత ఉంది. ఇప్పటికే సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ అయి ఉండవచ్చు. మొత్తంగా 50 వేల మంది ఉపాధ్యాయులు మాత్రమే టెట్‌లో అర్హత కలిగి ఉన్నారు. సుమారు 70 వేల మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదు. టెట్ అర్హత నేపథ్యంలో రెండు సంవత్సరాల్లో టెట్ పాస్ కావాలన్నా నిర్ణయం వల్ల, పదోన్నతులకు టెట్ కచ్చితంగా పాస్ కావాలనే షరతు వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రమవుతుంది. దాని వల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు నష్టపోతారు. ప్రధానోపాధ్యాయుల, ఇతర శాఖలలో పదోన్నతుల కోసం జిఒ టిఇఒటి లాంటి శాఖాపరమైన పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. అదే మాదిరి విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చినప్పటి (2010) నుంచే ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ పదోన్నతులకు కూడా టెట్ తప్పనిసరి చేస్తూ అమలు చేసి ఉంటే ప్రారంభంలోనే ఉపాధ్యాయులు దానిపై దృష్టి పెట్టి పరీక్షలు రాసి పాస్ అయ్యి ఉండేవారు.

# లద్దాఖ్‌లో మరో జెన్‌జెడ్ విప్లవం?



కేంద్ర ప్రాంతమైన లద్దాఖ్ ఆందోళనలతో భగ్గుమంటోంది. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలని, భారత రాజ్యాంగం లోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని బుధవారం (24.9.25) నాడు జనం ముఖ్యంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారి ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆందోళనకారుల డిమాండ్లు ఏమిటి? ఎందుకు ఇది నేపాల్‌లోని జెన్‌జెడ్ విప్లవం రీతిలో ఉధృతమైంది? కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? ఇవన్నీ లోతుగా పరిశీలించవలసి ఉంది. 2019 లో ఆర్టికల్ 370 ను రద్దు చేయడంతో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా లేకుండాపోయింది. జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. ఆ సమయంలో చాలా మంది కేంద్రం తీసుకున్న ఈ చర్యలను సమర్థించారు. అయితే ఏడాది తరువాత పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్ ఏర్పాటైన తరువాత రాజ్యాంగ హక్కుల రక్షణ కోల్పోయిందని, అన్నిటికీ కేంద్ర ప్రభుత్వమే పెత్తనం వహిస్తోందన్న ఆందోళన చెలరేగింది. ప్రత్యక్ష కేంద్ర పాలనకు వ్యతిరేకంగా అశాంతి పెరిగింది. తమ భూమి, సంస్కృతి, వనరులను కాపాడుకోవాలన్న స్థిరమైన అభిప్రాయం విప్లవంగా రూపొందింది. లద్దాఖ్ లోని రెండు ప్రధాన వర్గాలైన బౌద్ధ, ముస్లిం వర్గాలను కలుపుకుని లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి), కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్(కెడిఎ) ఉమ్మడి పోరాటం చేపట్టాయి. 1. లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పన 2. స్థానిక ఉద్యోగ నియామకాల కోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ 3. ప్రస్తుతం ఉన్న ఒకే ఒక పార్లమెంట్ స్థానానికి బదులుగా రెండు పార్లమెంట్ నియోజకవర్గాల ఏర్పాటు 4. భూమి, సంస్కృతి, ఉద్యోగాల రక్షణ కోసం లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్ కింద చేర్చడం ఈ నాలుగు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఆందోళనకారులు పెట్టారు. లద్దాఖ్ ప్రజలు తమ రాజకీయ స్వయం ప్రతిపత్తిని కోల్పోయారని, తమ సంస్కృతి, జీవన విధానాన్ని కాపాడుకోవాలంటే పూర్తిస్థాయి రాష్ట్రహోదా తప్పనిసరి అని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగం లోని ఆరో షెడ్యూల్‌లో ఆర్టికల్ 244(2), ఆర్టికల్ 275 (1) ఉన్నాయి. ఆర్టికల్ 244(2) అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు సంబంధించిన పరిపాలనను నియంత్రిస్తోంది. ఈ రాష్ట్రాల్లో గిరిజన హక్కులను రక్షించడం దీని ముఖ్య ఉద్దేశం. ఇక ఆర్టికల్ 275(1) షెడ్యూల్డ్ తెగల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు నిధులు అందజేయడానికి తోడ్పడుతుంది. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, రోడ్ల అనుసంధానం, విద్యుత్ సరఫరా, గృహనిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. నిధుల పంపిణీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనల ఆధారంగా జరుగుతుంది. గిరిజన విద్యార్థుల కోసం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు ఈ నిధుల నుంచి కొంతభాగం కేటాయించబడుతుంది. ఇవన్నీ ఆరో షెడ్యూల్ అమలైతేనే వర్తిస్తాయి. అందుకనే లద్దాఖ్ ప్రజలు తమకు రాష్ట్ర హోదాతోపాటు ఆరో షెడ్యూల్‌ను జత చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం లద్దాఖ్ లోని నిరుద్యోగ రేటు 26.5 శాతంగా ఉంది. ఇది దేశంలోనే రెండో అత్యధిక శాతంగా చెబుతున్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడానికి, ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భౌగోళిక సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా రెండు పార్లమెంట్ నియోజక వర్గాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ డిమాండ్లు అన్నిటిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖతో గత ఏడాది డిసెంబర్ నుంచి లేహ్ అపెక్స్ బాడీ చర్చలు జరుపుతోంది. గతంలో లేహ్ అపెక్స్ బాడీ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 35 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు కూడా. ఇప్పుడు కూడా ఆయన నిరాహార దీక్ష సాగించారు. కానీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. 'గత ఐదు సంవత్సరాలుగా యువత నిరుద్యోగులుగా ఉన్నారు. వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. యువత నిరుద్యోగులుగా మారడం, వారి ప్రజాస్వామిక హక్కులను లాక్కోవడం అనేది సామాజిక అశాంతికి కారణమని తాను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను, నేడు ఇక్కడ ప్రజాస్వామ్య వేదిక లేదు. మాకు హామీ ఇచ్చిన ఆరో షెడ్యూల్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. పదేపదే హామీలు ఇచ్చినప్పటికీ కేంద్ర హోం మంత్రిత్వశాఖ దాదాపు రెండు నెలలుగా స్థానిక ప్రతినిధులతో చర్చలు జరపడం లేదు' అని వాంగ్‌చూక్ ఈ సందర్భంగా ఆందోళన వెలిబుచ్చడం గమనార్హం. లద్దాఖ్ ప్రజల డిమాండ్లలో కొన్నిటికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రత్యేక సర్వీస్ కమిషన్, రెండు పార్లమెంటరీ నియోజక వర్గాల ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉన్నా లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించడం, ఆరో షెడ్యూల్ కింద చేర్చడం వంటి కీలక డిమాండ్లపై మాత్రం ఇంకా అంగీకరించకపోవడమే తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. కేంద్ర ప్రభుత్వం తమను నిర్లక్షం చేస్తోందన్న అసంతృప్తి యువతలో బాగా నాటుకుంది. ఒకప్పుడు శాంతియుతంగా నిరసనలు చేసిన లద్దాఖ్‌లో ప్రస్తుతం తీవ్ర ఆందోళనలు చెలరేగడానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్షమే కారణమని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. అయితే చర్చలు తిరిగి ప్రారంభించడానికి అక్టోబర్ 6న ప్రతినిధులతో సమావేశం కావడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కూడా ఏకపక్ష నిర్ణయమేనని ఆందోళనకారులు ధ్వజమెత్తుతున్నారు.

# భారతీయుల భవిష్యత్తుపై హెచ్1బి

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ప్రధాన ద్వారంగా ఉన్న హెచ్-1బి వీసా, భారతీయ యువతకు గ్లోబల్ అవకాశాల కోసం అనేక సంవత్సరాలుగా ప్రధాన మార్గంగా ఉంది. 1990లో అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ప్రవేశపెట్టబడిన ఈ వీసా ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజినీరింగ్, వైద్య, పరిశోధన రంగాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ప్రతి సంవత్సరం 85,000 కొత్త హెచ్-1బి వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ వర్గానికి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ లేదా పిహెచ్‌డి పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన హెచ్-1బి వీసాల 72.6 శాతం భారతీయులకే లభించింది. మొత్తం 188,123 కొత్త వీసాల్లో 131,549 భారతీయులు పొందారు. వీసా పొడిగింపులో భారతీయుల వాటా 79%. సిలికాన్ వ్యాలీ, న్యూజెర్సీ, టెక్సాస్, న్యూయార్క్ వంటి రాష్ట్రాల్లోని ఐటి కంపెనీలలో భారతీయులు 3040 శాతం వరకు ఉద్యోగులను ఆక్రమిస్తున్నారు. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి దిగ్గజ సంస్థలు లక్షలాది భారతీయులను అమెరికా ప్రాజెక్టులకు పంపు తున్నాయి. తాజా మార్పులు, కొత్త విధానం భారతీయులకు సవాళ్లను తెస్తోంది. ప్రధానంగా నైపుణ్య- జీత ఆధారిత ఎంపిక విధానం అమలు చేయబడుతున్నది. ఇప్పటివరకు లాటరీ పద్ధతిలో వీసాలు కేటాయించేవి. కానీ ఇప్పుడు ఎక్కువ వేతనం ఇచ్చే ఉద్యోగాలకు ప్రాధాన్యం ఉంటుంది. తక్కువ జీతంతో పనిచేసే ఉద్యోగాలకు అవకాశం తగ్గుతుంది. అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచింది. చిన్న, మధ్య తరహా కంపెనీలకు ఈ భారీ ఫీజు భారం. పెద్ద ఐటి దిగ్గజాలు మాత్రమే ఈ భారం మోయగలవు. మూడవ పక్షం ద్వారా ఉద్యోగులను వేరే ప్రాజెక్ట్‌లకు పంపడం కఠిన నియంత్రణలకు లోనవుతుంది. వీసా పొడిగింపు, వర్క్ ప్లేస్ మార్పులు, డాక్యుమెంటేషన్ కఠినతరం కావడంతో ఉద్యోగ భవిష్యత్ అనిశ్చితిగా మారుతోంది. భారతీయ ఐటి పరిశ్రమపై ప్రభావం ప్రత్యక్షం. భారతీయ ఐటి సేవల ద్వారా అమెరికాకు వచ్చే ఆదాయం 2023- 24లో సుమారు 150 బిలియన్ డాలర్లు. హెచ్-1బి పరిమితులు ఈ ఆదాయంపై, ఉద్యోగుల భవిష్యత్తుపై, పరిశ్రమ




వ్యూహాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. అమెరికాలో నివసిస్తున్న భారతీయుల అనుభవాలు దీన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. 2024 25 అధ్యయనాల ప్రకారం, అమెరికాలో పని చేస్తున్న భారతీయుల సుమారు 40% వీసా పొడిగింపులు ఆలస్యంగా పొందుతున్నారు. భారత ప్రభుత్వం ఈ అంశంపై పలు దఫాలు ప్రతిస్పందించింది. 2017లో ప్రధాని నరేంద్ర మోడీ -అధ్యక్షుడ ట్రంప్ సమావేశంలో, 2023లో బైడెన్- మోడీ సమావేశాల్లో హెచ్-1బి సమస్య చర్చలోకి వచ్చింది. భారత్ వీసా పరిమితులు భారతీయ ఐటి పరిశ్రమకు, భారత-అమెరికా వాణిజ్య సంబంధాలకు ప్రతికూలం అని స్పష్టంగా ప్రకటించింది. అమెరికా టెక్‌రంగంలో భారతీయుల స్థానం అత్యంత కీలకమైనది. సిలికాన్ వ్యాలీ, న్యూజెర్సీ, టెక్సాస్, న్యూయార్క్ వంటి ప్రాంతాల్లో భారతీయులు 30% ఉద్యోగాలను ఆక్రమిస్తున్నారు. ‾గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల, అడోబ్ సిఇఒ శాంతను నారాయణ్, ఐబిఎం సిఇఒ అర్వింద్ కృష్ణ వంటి భారతీయ మూలాల మేధావులు అమెరికా దిగ్గజ సంస్థలను నడిపిస్తున్నారు. కొత్త పరిస్థితుల్లో భారతీయులకు సవాళ్లు ఉన్నప్పటికీ, కొత్త అవకాశాలు కూడా ఉన్నాయి. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా కార్యక్రమాల ద్వారా భారత ప్రభుత్వం దేశీయ ఐటి నైపుణ్యాలను బలపరుస్తోంది. అమెరికా వీసా పరిమితుల కారణంగా ప్రతిభావంతులైన భారతీయులను స్వదేశంలోనే వినియోగించడానికి అవకాశాలు పెరుగుతున్నాయి. మొత్తం మీద హెచ్-1బి వీసా కొత్త విధానం అమెరికాలోని లక్షలాది భారతీయుల భవిష్యత్తుపై, భారతీయ ఐటి పరిశ్రమపై, అలాగే ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపుతోంది. ఒకవైపు ఆందోళన, మరోవైపు స్వదేశంలో అవకాశాల విస్తరణ -ఈ రెండింటి మధ్య భారతీయ ప్రతిభ భవిష్యత్తును నిర్ధారించనుంది.

# మహాదానం.. మనమూ చేద్దాం!

మన రక్తం మనల్ని బతికిస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇతరుల జీవం నిలబెడుతుంది. రక్తం అమృతభాండం లాంటిది. పంచుకున్నకొద్దీ పెరుగుతుంది. ప్రమాదాల్లోనో, ప్రసూతి సమయంలోనో, శస్త్ర చికిత్సల కారణంగానో ఎవరికి రక్తం అవసరమైనా.. స్వచ్ఛందంగా అందిద్దాం. మన రక్తంలో మానవత్వం ప్రవహిస్తున్నదని నిరూపించుకుందాం శరీరంలోని వివిధ అవయవాలకు ప్రాణవాయువును చేరవేసే వాహకం.. రక్తం. మనిషికి శ్వాస ఎంత ముఖ్యమో, రక్తమూ అంతే ప్రధానం. శ్వాస ద్వారా మనం తీసుకున్న ప్రాణవాయువును ప్రధాన అవయవాలైన.. గుండె, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలతో పాటు అన్ని అంతర్గత భాగాలకూ అందిస్తుంది రక్తం. రోడ్డు ప్రమాదాలు, ఇతర సంఘటనలు జరిగినప్పుడు రోగి శరీరంలోని రక్తం ధారాపాతంగా బయటికి పోతుంది. ఫలితంగా ఒంట్లోని రక్తం తగ్గిపోతుంది. మెదడు, గుండె తదితరాలకు రక్త సరఫరా నిలిచిపోవడంతో.. ఆక్సిజన్ కూడా అందదు. వివిధ అవయవాలు పనిచేయడం మానేస్తాయి.ఈ పరిస్థితుల్లో రోగి మరణించే ఆస్కారమూ ఉంది. కాబట్టే ప్రమాదాల్లో తీవ్ర రక్తస్రావానికి గురైనవారికి తక్షణం రక్తం ఎక్కిస్తారు వైద్యులు. మహిళల విషయానికొస్తే.. చాలా మందికి కాన్పుల సమయంలో రక్తస్రావం జరుగుతుంది.



అలాంటప్పుడు బయటి నుంచి రక్తం అవసరం అవుతుంది. గుండె, కాలేయం, కిడ్నీలు తదితర భాగాలకు శస్త్రచికిత్సలు జరిగినప్పుడు, ఇతర ఆపత్సమయాల్లోనూ రోగులకు రక్తం ఎక్కించాల్సిందే. ఆలస్యమైనకొద్దీ ప్రాణగండమే. ఈ క్రమంలోనే రక్తదానానికి ప్రాధాన్యం పెరిగింది. రక్తదాన ఆవశ్యకతను జనంలోకి తీసుకెళ్లి.. రక్తదాతలను ప్రోత్సహించే క్రమంలో ఏటా జూన్ 14ను 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం'గా జరుపుకొంటారు. ఎముక మజ్జ రక్తానికి జన్మస్థానం. తొమ్మిది రకాలు రక్తంలో ఎనిమిది ప్రధాన గ్రూపులతోపాటు, మరొక అరుదైన గ్రూపు కూడా ఉంది. ఆ ఎనిమిదిలో నాలుగు పాజిటివ్ అయితే, నాలుగు నెగెటివ్. సుమారు 90 శాతం మంది పాజిటివ్ గ్రూపులకు చెందిన రక్తాన్నే కలిగి ఉంటారు. అందులో ఎక్కువ మంది 'ఒ-పాజిటివ్' పరిధిలోకి వస్తారు. రెండో స్థానంలో 'ఎ-పాజిటివ్', మూడో స్థానంలో 'బి-పాజిటివ్', నాలుగో స్థానంలో 'ఎబి-పాజిటివ్' ఉంటారు. ఇవి కాకుండా.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపులూ ఉంటాయి. ఈ ఎనిమిదింటిలో 'ఎబి-నెగెటివ్' అరుదైంది. ప్రతి వెయ్యిమందిలో ఆరుగురికి మాత్రమే ఈ గ్రూపు రక్తం ఉంటుంది. ఇక, అన్నిటికంటే అపురూపమైంది 'బాంబే బ్లడ్ గ్రూప్'.

**అత్యవసర పరిస్థితుల్లో**

ఒ-పాజిటివ్ రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో పాజిటివ్ గ్రూప్‌కు చెందిన.. అంటే ఎ-పాజిటివ్, బి-పాజిటివ్, ఎబి-పాజిటివ్ వ్యక్తులకు ఎక్కించవచ్చు. కానీ, నెగెటివ్ గ్రూపులకు అంటే.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపుల వారికి అస్సలు ఎక్కించకూడదు. అలా చేస్తే ప్రాణాంతకం కూడా. ఒ-నెగెటివ్ రక్తాన్ని మాత్రం అన్నిరకాల పాజిటివ్, నెగెటివ్ గ్రూపుల రోగులకు ఎక్కించవచ్చు. అందుకే దీన్ని 'యూనివర్సల్ డోనర్' అని పిలుస్తారు.

**బాంబే బ్లడ్‌గ్రూప్**

1952లో మొదటి సారిగా డాక్టర్ భేండే అనే వైద్యుడు.. ముంబైలో ఈ అరుదైన గ్రూపును గుర్తించారు. కాబట్టే, దీనికి బాంబే బ్లడ్‌గ్రూప్ అని పేరు పెట్టారు. పదివేల మందిలో ఒకరికి మాత్రమే ఈ తరహా రక్తం ఉంటుంది. బాంబే గ్రూపు వ్యక్తులకు ఆ గ్రూపునే ఎంచుకోవాలి. మరే ఇతర రకాన్నీ ఇచ్చేందుకు వీలులేదు.

**ఏం ఉంటాయి?**

సాధారణంగా దాతల ద్వారా సేకరించిన రక్తం నుంచి రెండు రకాల ద్రవాలను, రెండు రకాల కణాలను తీస్తారు. అందులో ముఖ్యమైంది 'ప్యాక్డ్ రెడ్ బ్లడ్‌సెల్స్'. 'రెడ్ బ్లడ్‌సెల్స్' అనీ అంటారు. రక్తంలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్స్, ప్లాస్మా.. అనే అనే నాలుగు ప్రధాన పదార్థాలు ఉంటాయి. వీటినే 'కాంపోనెంట్స్'గా వ్యవ హరిస్తారు. ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తాన్ని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరు చేస్తారు. ఆ ప్రక్రియలో ఎర్ర రక్తకణాలన్నీ అడుగు భాగానికి చేరుకుంటాయి. ప్లాస్మా పైకి తేలుతుంది. ప్లేట్‌లెట్స్ మధ్యభాగంలో ఉండిపోతాయి. వీటిని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరుచేస్తారు. అవసరాన్ని బట్టి రోగులకు ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ ఎక్కిస్తారు.

**ఎర్ర రక్తకణాలు**

ఎర్రరక్త కణాలున్న ద్రవాన్ని రెడ్ బ్లడ్‌సెల్స్(ఆర్‌బీసీ) అంటారు. ఎర్ర రక్తకణాలు శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేస్తాయి. ఎర్ర రక్తకణాలను 43 రోజుల పాటు నిల్వ ఉంచవచ్చు. గుండె, కాలేయం, కిడ్నీ మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు, కాన్పులు, ప్రమాదాల సమయంలో ఎక్కిస్తారు. పరిస్థితి తీవ్రతను బట్టి రక్తహీనత ఉన్న వారికి కూడా ఎర్ర రక్త కణాలను అందిస్తారు.

**ప్లేట్‌లెట్స్**

ప్లేట్‌లెట్స్ రక్తస్రావాన్ని అరికడతాయి. శరీరం నుంచి ధారాపాతంగా కారిపోకుండా అడ్డుపడతాయి. శస్త్ర చికిత్సలు, రోడ్డు ప్రమాదాల్లో రోగికి తీవ్ర రక్తస్రావం జరిగినప్పుడు.. ఈ కణాలను ఎక్కిస్తారు. క్యాన్సర్, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రబలినప్పుడు రోగి శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. అప్పుడు కూడా ఈ కణాల అవసరం ఏర్పడుతుంది. ప్లేట్‌లెట్స్ కణాలను ఐదు రోజులు నిల్వ చేయవచ్చు.

**ప్లాస్మా ద్రవం**

అగ్ని ప్రమాద బాధితులకు ఎక్కువగా ప్లాస్మా ఎక్కిస్తారు. ఇలాంటి సందర్భంలో ఒంటిమీది చర్మం కాలిపోయి మాంసం తేలుతుంది. రక్తంలోని ద్రవ పదార్థం ఆవిరైపోతుంది. ప్లాస్మాకు శరీరంలోని విష పదార్థాలను నిరోధించే శక్తి ఉంటుంది. కాలిన గాయాల వల్ల ప్లాస్మా ఆవిరైపోవడంతో శరీరంలో విషపదార్థాలు పేరుకుంటాయి. దీన్నే 'ఇన్‌ఫెక్షన్' అంటారు. ప్లాస్మా తగ్గేకొద్దీ ఇన్‌ఫెక్షన్స్ పెరిగిపోతాయి. ప్లాస్మాను నిర్దిష్ట ఉష్ణోగ్రతల వద్ద సంవత్సరం పాటు నిల్వ ఉంచవచ్చు. అగ్ని ప్రమాద బాధితులకు, దీర్ఘకాలిక కాలేయ వ్యాధిగ్రస్తులకు ప్లాస్మాను ఎక్కువగా వినియోగిస్తారు. అలాంటివారికి సంజీవినిలా పనిచేస్తుంది.

**రక్త దానానికి అర్హతలు**

సాధారణంగా, రక్తదాన సమయంలో ఒక వ్యక్తి నుంచి 450 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తం సేకరించే ముందు దాతకు కొన్ని పరీక్షలు చేస్తారు. రక్తదానం చేసేవారికి కొన్ని అర్హతలు కూడా ఉండాలి.

పద్దెనిమిదేండ్లు నిండాలి. అరవై ఏండ్లలోపు వారై ఉండాలి.

మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండాలి

60 కిలోలకు పైగా బరువు కలిగి ఉండాలి.

రక్తపోటు సాధారణంగా ఉండాలి.

రక్తంలో హిమోగ్లోబిన్ తగినంత ఉండాలి.

చర్మవ్యాధులు ఉండకూడదు.

హెచ్‌ఐవీ తదితర అంటువ్యాధులు ఉండకూడదు.

రక్తదానం చేసిన సుమారు 21 రోజుల్లో శరీరం ఆ లోటును భర్తీ చేసుకుంటుంది.కాబట్టి, ఒకసారి రక్తదానం చేసినవారు, కనీసం మూడు మాసాల తరువాత మరో రక్తదానానికి సిద్ధం కావచ్చు. ఇంకో ప్రాణాన్ని నిలబెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయవచ్చు. రక్తదానాన్ని మించిన మహాదానం లేదు. రక్తం ఇవ్వడం అంటే.. అమృతాన్ని ప్రసాదించడమే. అపోహలను, భయాలను వదిలిపెట్టి అర్హులంతా రక్తదానానికి ముందుకు రావాలి. కాకపోతే రక్తదానానికి వెళ్లేముందు కొన్ని జాగ్రత్తలూ అవసరం. ముందురోజు కంటినిండా నిద్రపోవాలి. రక్తదానానికి ముందు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. పుష్కలంగా మంచినీళ్లు తాగాలి. దీర్ఘకాలంగా ఏవైనా మందులు వాడుతుంటే.. ఆ విషయాన్ని తెలియజేయాలి.

**రక్తం తగ్గిపోతే..**

రక్తం లేకపోతే మనిషి బతకలేడు. శరీరంలో ప్రవహించే రక్తం మెదడు, గుండెతో పాటు ఇతర అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుంది. రక్త ప్రసరణ తగ్గిపోయినా, సరఫరా నిలిచిపోయినా.. మెదడు పనిచేయడం మానేస్తుంది. రక్తహీనత వల్ల ముఖ్యంగా బీపీ పడిపోతుంది. అంటే రక్తప్రసరణ ప్రవాహ తీవ్రత తగ్గుతుంది. దీనివల్ల మెదడుకు ప్రాణవాయువు అందదు. దీంతో మెదడు చైతన్యహీనం అవుతుంది. 'బ్రెయిన్‌డెడ్' అంటే ఇదే. రక్త ప్రసరణ ఆగిపోతే మెదడు 3 నుంచి 5 నిమిషాలకు మించి పనిచేయదు. ఈ సమయం దాటితే నిర్జీవ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత వల్ల దెబ్బతినే రెండో ప్రధాన అవయవం గుండె. రక్తప్రసరణ ఆగిన 30 నుంచి 45 నిమిషాల వరకు మాత్రమే కనాకష్టంగా పనిచేస్తుంది. అంతకు మించితే శాశ్వతంగా ఆగిపోతుంది.

# హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ మంచిదేనా?



వయసు మీద పడుతుంటే బట్టతల రావడం సహజమైన పరిణామం. కానీ ఈ సమస్య ఇప్పుడు యువతరంలో ఎక్కువగా కనిపిస్తున్నది. జుట్టు రాలిపోవడం అన్నది మన ఆత్మవిశ్వాసం, హుందాతనం మీద ప్రభావం చూపుతుంది. మానసికంగా కుంగదీస్తుంది. అయితే జుట్టు రాలిపోవడం, బట్టతల ఏమంత పెద్ద సమస్యలు కావు. వివిధ పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్.. సర్జరీ ద్వారా బట్టతలకు వెంట్రుకలు అమర్చే చికిత్స. ఇందులో భాగంగా తల వెనక, గడ్డం, ఛాతీలాంటి భాగాల నుంచి ఆరోగ్యవంతమైన వెంట్రుకల కుదుళ్ల (హెయిర్ ఫాలికిల్స్)ను తీసుకుని, జుట్టు ఊడిపోయిన భాగంలో అమరుస్తారు. అలా రాలిపోయిన వెంట్రుకల స్థానంలో శాశ్వతంగా కొత్త జుట్టు మొలిపిస్తారు. తలమీద మాత్రమే కాదు.. కనుబొమలు, గడ్డం లాంటి భాగాల్లో వెంట్రుకలు అమర్చడానికి కూడా ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోతుంటే.. తలపైన ఉన్న కుదుళ్ల మొదళ్లను మూసివేయడానికి థెర్మోస్కోపిక్ పరీక్షలు చేస్తారు. అవసరం అనుకుంటే.. ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ (పీఆర్‌పీ)తో సమస్యను కొంతమేర చక్కబెడతారు. ప్రాథమిక దశలో ఇది ఉత్తమం.

**దశను బట్టి చికిత్స**

బట్టతల దశను బట్టి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తారు. సాధారణంగా 18 ఏండ్లు దాటిన ఎవరైనా ఈ చికిత్స చేయించుకోవచ్చు. కాకపోతే, 25 ఏండ్లు వచ్చేదాకా ఆగితేనే మంచిది. చిన్న వయసులోనే వచ్చే బట్టతల స్థిరంగా ఉండదు. పెద్దయ్యేకొద్దీ విస్తరిస్తూ పోతుంది. సర్జరీకి వెళ్లడానికి ముందు.. మందులు, ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ (పీఆర్‌పీ)తో సమస్యను కొంతమేర నివారించుకోవచ్చు. మరోదారి లేకపోతే.. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు వెళ్లడమే ఉత్తమం. చిన్న వయసులో ట్రాన్స్‌ప్లాంట్ చేస్తే ఓ ఇబ్బంది ఎదురవుతుంది. బట్టతల విస్తరిస్తూ పోతున్నప్పుడు.. సర్జరీ చేయని భాగంలో వెంట్రుకలు రాలిపోకుండా వైద్యుల సలహాతో మందులు వాడాలి. లేకపోతే, అసహ్యంగా కనిపిస్తుంది. ఆ అతుకుల కంటే.. బట్టతలే నయం అనిపిస్తుంది. కాబట్టి, ఆలో చించి తగిన నిర్ణయం తీసుకోవాలి.



# ఆ లక్షణాలు ఉంటే..

మా పాప వయసు ఆరేండ్లు. ఏడాదికాలంగా తరచూ పొట్టలో నొప్పి అంటూ ఏడుస్తుంది. కాసేపటికే తగ్గిపోయిందని చెబుతుంది. పిల్లల డాక్టర్లను సంప్రదించాం. పొట్ట స్కాన్ కూడా చేయించాం. ఎలాంటి సమస్యాలేదని నిర్ధారించారు. ఇది ప్రమాదకరమా?

**ఓ పాఠకురాలు**

బడి వయసు పిల్లల్లో పొట్టనొప్పి సాధారణమే. చాలాసార్లు ఎలాంటి కారణమూ ఉండకపోవచ్చు. పేగుల్లో చలనం వల్ల నొప్పిగా అనిపించవచ్చు. అదీ కాసేపే. ఆ ఒక్కటీ తప్పించి ఏ ఇబ్బందీ ఉండదు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులుగా మనం.. పిల్లల దినచర్యను గమనించాలి. మలబద్ధకం ఉందేమో తెలుసుకోవాలి. మల విసర్జన సాఫీగా జరుగుతున్నదా లేదా అనేది కనుక్కోవాలి. అజీర్తి లక్షణాలు ఉంటే ఆహారంలో మసాలాలు తగ్గించాలి. పోషకాహారం ఇవ్వాలి. బయటి తిండి దూరం పెట్టాలి. ప్రత్యేకించి అమ్మాయిల్లో యూరిన్ ఇన్ఫెక్షన్ కూడా పొట్టనొప్పికి ఓ కారణమే. అదే సమయంలో బిడ్డ పెరుగుదల ఎలా ఉందన్నదీ విశ్లేషించుకోవాలి. అన్నీ సాధారణంగా ఉంటే ఆందోళన అవసరం లేదు. ముందు జాగ్రత్తగా నిపుణుల సిఫారసుతో కొన్ని పరీక్షలు చేయిస్తే సరిపోతుంది. బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, రక్తహీనత, కామెర్లు, కీళ్లనొప్పులు, మూత్రంలో మంట, దీర్ఘకాలిక విరేచనాలు, మలంలో రక్తం.. తదితర లక్షణాలు ఉంటే మాత్రం వెంటనే నిపుణులను సంప్రదించాలి.

# ముల్లంగిలో మనకు తెలియని ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..!



ముల్లంగి చూడటానికి తెల్లగా ఉన్నా తింటే ఘాటుగా ఉంటుంది. అందుకే దీన్ని డైరెక్ట్‌గా కూర వండటం చాలా తక్కువ. సాంబార్‌లో క్యారెట్‌కు బదులు ముల్లంగి వాడుతారు. ముఖ్యంగా చలికాలంలో ప్రకృతి మనకు అందించే ఈ ముల్లంగి వల్ల మనకు తెలియని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అనేక వ్యాధులకు దివ్య ఔషధంగా పనిచేస్తుంది.

ముల్లంగి తింటే మలబద్ధకం మన దరిచేరదు. అజీర్తి అనే మాటే వినపడదు. కడుపు నొప్పి, ఆకలి మందగించడం వంటి సమస్యలకు ముల్లంగి మంచి పరిష్కారం. రూపంలోనైనా, ముక్కలుగా తరుగుకునైనా తినొచ్చు. ఘాటు పోవడానికి ముల్లంగి ముక్కలకు కొంచెం ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం కలుపుకుంటే బాగుంటుంది. లేదా%ళా% సన్నగా కట్‌చేసిన ముల్లంగి ముక్కలను మెత్తగా నూరి చిక్కని రసంలా తయారు చేసుకుని అందులో తేనే కలుపుకుని రోజుకు మూడుసార్లు తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముల్లంగి గడ్డనే కాదు దాని ఆకులు కూడా మంచి మెడిసనే. ఆకులను నూరి రసంగా తయారు చేసుకుని రోజుకు ఒక కప్పు చొప్పున 15 రోజులు తాగితే కిడ్నీ సంబంధిత సమస్యలు దూరమవుతాయి.

ముల్లంగి గింజలు కూడా మంచి ఔషధంగా పని చేస్తాయి. ఒక చెంచా ముల్లంగి గింజలను ఆవుపాలలో మరిగించి ఆ కాషాయానికి కొంచెం ఉప్పు, నిమ్మరసం, పెప్పర్ పొడి యాడ్ చేసుకుని ప్రతిరోజూ రాత్రిపూట తాగితే నెల రోజుల్లో శ్రీఘ్రస్కలన సమస్య తగ్గుతుంది. ముల్లంగిలో క్యాన్సర్ నిరోధక గుణాలుంటాయి. ఇవి క్యాన్సర్ కణితుల పెరుగుదలను అడ్డుకుంటాయి. రక్తంలో చెక్కర స్థాయిలను తగ్గించి మదుమేహాన్ని నియంత్రిస్తాయి.

# గురు దేవోభవ

తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది. తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.వేదవ్యాస మహర్షి పంచమ వేదంగా లోకానికి అందించిన మహాభారతంలో గురు వైభవాన్ని ప్రకటించే ఇతివృత్తాలు ఎన్నో కనిపిస్తాయి. జగద్గురువైన శ్రీకృష్ణుడే స్వయంగా సాందీపుని దగ్గర శిష్యునిగా విద్యాభ్యాసం చేయడం, కురు కుమారులు ద్రోణాచార్యుడి శిష్యరికంలో సాటిలేని యోధులుగా తయారవ్వడం, కేవలం గురుభక్తితో ఏకలవ్యుడు సాటిలేని మేటి విలుకాడుగా ప్రసిద్ధిపొందడం%ౌా% ఇవన్నీ ప్రాచుర్యం పొందిన కథలు. గురువైభవాన్ని ప్రకటించే మరో వృత్తాంతం మహాభారతం అరణ్యపర్వంలో ఉంది.

**యవక్రీతుడి వృత్తాంతం**

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ సహాధ్యాయులు. ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసి, సకల విద్యల్లోను పాండిత్యం సంపాదించారు. తపస్సుతో ఇద్దరూ మహర్షిత్వాన్ని సాధించారు. రైభ్యుడి కుమారులు కూడా తండ్రి చూపిన మార్గంలో సద్గురువును ఆశ్రయించి, వేదవేదాంగాలు అభ్యసించి, ఉత్తమ గుణాలతో శోభిల్లుతూ, అందరి ప్రశంసలు అందుకున్నారు. భరద్వాజుని కుమారుడు యవక్రీతుడు. ఉపనయనం జరిగిన క్షణం నుంచి, యవక్రీతుడు కేవలం తపస్సు ద్వారా సకల విద్యల్లో పాండిత్యం సంపాదించాలని భావిస్తుంటాడు. గురు శుశ్రూష ద్వారా విద్యాభ్యాసం చేయాలంటే ఎంతో సమయం పడుతుంది కాబట్టి, తపస్సు ద్వారా తేలికగా జ్ఞానం పొందవచ్చని అతని ఆలోచన. రైభ్యుడి కుమారులకు సమాజంలో దక్కుతున్న ఆదరణ ఇతనిలో మరింత మాత్సర్యాన్ని కలిగిస్తుంది. దీంతో యవక్రీతుడు ఇంద్రుడి గురించి, ఘోర తపస్సు చేశాడు.'గురూపదేశం లేని విద్య మాత్సర్యాన్ని, అహంకారాన్ని పెంచుతుందని, ఈ ప్రయత్నం విడిచిపెట్టమని' వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఇంద్రుడు యవక్రీతుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తాడు. అయినా, అతను పట్టు విడిచిపెట్టడు. దీంతో, చేసేదిలేక ఇంద్రుడు యవక్రీతుడికి వేదాలను భాసింపజేస్తాడు. అహంకారం తగదంటూ భరద్వాజుడు యవక్రీతుడికి ఎన్నో జాగ్రత్తలు చెబుతాడు. కానీ, వర గర్వంతో విర్రవీగుతున్న యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమంలోకి ప్రవేశించి, మహర్షి కోడలిని చెరబట్టే ప్రయత్నం చేస్తాడు. దీంతో కోపించిన రైభ్యుడు యవక్రీతుడిని వధిస్తాడు. కొంతకాలం తర్వాత రైభ్యుని రెండో కుమారుడు దయతలచి, తన తపశ్శక్తితో యవక్రీతుడిని పునర్జీవితుణ్ని చేస్తాడు.

తన విద్యలు ఎందుకు నిష్ప్రయోజనం అయ్యాయని యవక్రీతుడు దేవతల్ని ప్రశ్నిస్తాడు. 'గురుముఖంగా నేర్చుకోకపోవటం వల్లే నీ విద్యలు ఫలించలేద'ని దేవతలు స్పష్టం చేస్తారు. ఇదీ గురువైభవం. ఈ భావాన్నే ప్రకటిస్తూ శ్రీనాథ మహాకవి 'గురువు నేర్పని విద్య గుడ్డివిద్య' అన్నాడు. మహాకవి కాళిదాసు 'శుశ్రూష స్వగురూన్' అంటూ 'గురు శుశ్రూష ద్వారానే విద్యలు నేర్చుకోవాల'ని చెప్పాడు.

**దీపకుడి గురుభక్తి**

కేవలం నిశ్చలమైన గురుభక్తితో శ్రీమన్నారాయణుని సాక్షాత్కారం పొందిన శిష్యలోక చక్రవర్తి దీపకుడు. వేదధర్ముడనే గురువు దగ్గర దీపకుడు విద్యాభ్యాసం చేస్తుంటాడు. వినయంతో, సకల శుభ లక్షణాలతో గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు. ఒకరోజు వేదధర్ముడు దీపకుడిని పిలిచి 'దీపకా! పూర్వజన్మలో నేను చేసిన రెండు పాపాలను పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు కాశీ క్షేత్రానికి వెళ్లాలి. ఆ పాపాలను ఆవహింపజేసుకున్నప్పుడు నా స్వభావం పూర్తిగా మారిపోతుంది. అత్యంత కఠినుడిగా మారిపోతాను.



కుష్ఠు రోగం వస్తుంది. జుగుప్స కలిగించే రూపంతోపాటు అంధత్వం కూడా వస్తుంది' అంటాడు. దీపకుడు 'మహానుభావా! ఆ సమయంలో తమకు సేవ చేసుకునే భాగ్యం నాకు అనుగ్రహించండి' అని గురువును వేడుకుంటాడు. ఇద్దరూ కలిసి కాశీ క్షేత్రానికి చేరుకుంటారు. వేదధర్ముడు పాపాలను ఆవహింపజేసుకుంటాడు. అతిభయంకరమైన రూపం, కఠిన స్వభావం అతనికి సంప్రాప్తిస్తాయి. అన్నిటినీ తట్టుకుంటూ గురుసేవ చేస్తుంటాడు దీపకుడు. ఆ శిష్యుడు చేస్తున్న అనితర సాధ్యమైన గురుసేవకు మహదానందం పొందిన కాశీ విశ్వనాథుడు దీపకుడికి ప్రత్యక్షమై వరం కోరుకోమని అడుగుతాడు. ఆ సమయంలో నిద్రిస్తున్న గురువుకు పాదసేవ చేస్తుంటాడు దీపకుడు. 'తనకేమీ తెలియదని, గురువుగారు నిద్ర నుంచి మేల్కొనగానే, వారిని అడిగి చెబుతాన'ని విశ్వనాథుడికి బదులిస్తాడు.ఒవేదధర్ముడు నిద్ర నుంచి మేల్కొనగానే జరిగిందంతా వివరిస్తాడు దీపకుడు. 'మీ పాపాలు పోగొట్టమని విశ్వనాథుడిని అడుగుతానని, అందుకు అనుమతించమ'ని అభ్యర్థిస్తాడు. ఇందుకు వేదధర్ముడు ఒప్పుకోడు. ఎవరి పాపాలు వారే అనుభవించాలని, అప్పుడే పూర్తిగా కర్మఫలితం నశిస్తుందంటాడు. మర్నాడు దీపకుడు శివుడి సన్నిధికి వెళ్తాడు. కానీ, ఏ వరం కోరుకోడు. నిశ్చలంగా దైవాన్ని చూస్తూ నిల్చుంటాడు. దీపకుడి ఉన్నతమైన సాధనను మెచ్చుకున్న విశ్వనాథుడు, శ్రీమన్నారాయణుడి దగ్గరికి వెళ్లి, దీపకుని వృత్తాంతం చెబుతాడు. హరిహరులిద్దరూ దీపకుడికి ప్రత్యక్షమవుతారు.

'నారాయణా! మిమ్మల్ని నేనెప్పుడూ దర్శించలేదు. కనీసం స్మరించలేదు కూడా. నాకు ఎందుకు ప్రత్యక్షమయ్యార'ని దీపకుడు విష్ణుమూర్తిని ప్రశ్నిస్తాడు. అందుకు నారాయణుడు 'దీపకా! నీవు అచంచలమైన భక్తితో గురుసేవ చేస్తున్నావు. గురువు త్రిమూర్తి స్వరూపుడు. కాబట్టి, నన్ను అర్చించినట్టే. ఏం వరం కావాలో కోరుకో' అని స్వామి దీపకుడిని అడుగుతాడు. 'స్వామీ! ఎన్నటికీ తరగని అచంచలమైన గురుభక్తి నాకు ప్రసాదించమ'ని దీపకుడు నారాయణుడిని వేడుకుంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన నారాయణుడు అనేక వరాలు అనుగ్రహిస్తాడు. నిశ్చలమైన గురుభక్తితో తనతోపాటు తన గురువును కూడా తరింపజేసిన ఘనతను దీపకుడు సాధించాడు. గురువైభవానికి అసలైన నిదర్శనం ఇది.

# రాశిఫలాలు



**మేషం**

శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ధనచింత ఉండదు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. సమాజంలో గౌరవమర్యాదలు లభిస్తాయి. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.

**వృషభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనం వహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మిథునం**

ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉండవు. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంలో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది.పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్త వహిస్తారు. మంచి అవకాశాలను కోల్పోతారు.

**కర్కాటకం**

ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడుతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోకూడదు. సంఘంలో అప్రతిష్ట రాకుండా జాగ్రత్త పడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడుతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**తుల**

నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది.

**వృశ్చికం**

విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. మెలకువగా ఉండటం అవసరం. స్థానచలనం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. రుణలాభం పొందుతారు. ఎలర్జీతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలుంటాయి.

**ధనుస్సు**

కుటుంబ కలహాలు దూరమవుతాయి. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**మకరం**

సహ ఉద్యోగులకు సహకరించే అవకాశం లభిస్తుంది. తలచిన కార్యాలన్నీ విజయవంతంగా పూర్తిచేసుకోగలుగుతారు. బంధు, మిత్రుల మర్యాద మన్ననలను పొందుతారు. అనారోగ్య బాధలు ఉండవు. మీ ఆలోచనలు ప్రణాళికాబద్ధంగా ఉంటాయి. అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.

**కుంభం**

నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు. మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది.

**మీనం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ఆత్మీయుల సహాయ సహకారాలకోసం సమయం వెచ్చించాల్సి వస్తుంది.

# పాదోదకం పావనం శుభం





సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్ధ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహెూన్నత భక్తులు%ౌా% సమ తామూర్తి%ౌా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ౌా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్య నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది.కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది."ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు– "స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు. కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ౌా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియోల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్-డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అలవాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగిం చడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్-స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.- శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు. కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ. టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీ వో పీ డీ ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

# విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

# ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?



సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.

సత్యమేవ జయతే
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# ఎసిడిటీ?




క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు.ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి.వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి.



తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్.నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.

### ఛాతీలో మంట..

ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవన శైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.



### నిర్ధారణ పరీక్షలు

..పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

### తీవ్రతను బట్టి

అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది. ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# మునగతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేసే మునగ ఎంతో మేలు చేకూరుస్తుంది. మునగలో ఫైబర్‌తో పాటు ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మునగాకులో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల కారణంగా శరీరంలో వాపు ప్రక్రియను ఇది నివారిస్తుంది. మునగ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను చక్కగా నియంత్రిస్తుంది.మునగ కాయలతో పాటు మునగాకులో ఆరెంజ్ కంటే ఏడు రెట్లు అధికంగా విటమిన్ సీ ఉంటుంది. అరటిపండులో ఉన్న పొటాషియం కంటే 15 రెట్లు అధిక పొటాషియం ఉంటుంది. ఇక మునగతో 300కు పైగా వ్యాధులకు చికిత్స అందించవచ్చని నిపుణులు చెబుతుంటారు. ఆస్త్మా, ఆర్థరైటిస్, డయాబెటిక్ రోగులకు చికిత్సలో మునగను విశేషంగా వాడుతుంటారు. మునగాకులు ఒబెసిటీని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో తోడ్పడతాయి. మునగలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉండటంతో ఎముకల పుష్టికి ఇది మేలు చేస్తుంది. మునగలో ఎన్నో విటమిన్లు, మినరల్స్‌తో పాటు కడుపుబ్బరం వంటి జీర్ణాశయ సమస్యలనూ నివారించే ఔషధ గుణాలున్నాయి.

# అద్భుత ఫిజిక్ మీ సొంతం కావాలంటే..!

బరువు తగ్గడం అనేది ఎంతో సంక్లిష్టమైన టాస్క్ అని చెబుతుంటారు. జీవన శైలి, ఆహారం పట్ల ఎంతో జాగ్రత్తగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించినప్పుడే బరువు తగ్గడంలో ఆశించిన ఫలితాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు ఎన్నో చిట్కాలు, పద్ధతులు అందుబాటులో ఉన్నా వ్యక్తులను బట్టి అందుకు అనుగుణమైన ప్రత్యేక ఫార్ములాను అనుసరించడం ద్వారానే వెయిట్ లాస్ లక్ష్యాలను అందుకోగలం.



కొన్ని జీవనశైలి మార్పులు కొందరికి ఫలితాలనిస్తే అందరికీ అవే ఫలితాలు కనిపించాలని ఆశించలేం. బరువు తగ్గడమనేది ఆరోగ్యకరమైన పద్ధతులతో సధిస్తే అది ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. సమతులాహారంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక బరువును తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనే ఆరాటంలో భోజనం మానివేయడం, భోజనానికి భారీ విరామం ఇవ్వడం వంటివి చేయవద్దని చెబుతున్నారు.నిపుణుల సూచనలు లేకుండా మీరంతట మీరే ఉపవాసంతో గడిపితే జీవక్రియల వేగం మందగించి బరువు తగ్గడం అటుంచి ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక బ్రేక్‌ఫాస్ట్‌లో అధిక ప్రొటీన్‌లు ఉండేటా చూసుకోవడంతో మధుమేహం అదుపులో ఉండటమే కాకుండా, కడుపు నిండిన భావనతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటారు. బరువులు ఎత్తడం ద్వారా కండరాలు బలోపేతమై జీవక్రియల వేగం పెరుగుతుంది. దీంతో ఎక్కువగా తిన్నా శరీరంలో కొవ్వు పేరుకుపోవడం జరగదు. ఇక రోజుకు మూడు లీటర్ల నీరు తాగడం, తగినంత నిద్ర, భోజనం చేసిన తర్వాత కొద్దిసేపు నడవటం వంటివి పాటిస్తే అధిక బరువు సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# జపనీయుల డైట్‌తో ఫ్యాటీ లివర్ వ్యాధి నియంత్రణ



అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆహారంగా జపనీయుల డైట్ (%ఎముశ్రీష్ట్ర ుఆజూం%) ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పలు వ్యాధుల నియంత్రణతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను జపాన్ డైట్ అందిస్తుందని చెబుతుంటారు. ఈ ఆహారం ద్వారా ప్రజలు ఫ్యాటీ లివర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు పేర్కొంది. పోషకాహార లోపంతో పాటు చురుకైన జీవన శైలి లోపించడంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు ఫ్యాటీ లివర్ డిసీజ్ బారినపడుతున్నారు.

జపనీయుల తరహా ఆహారం తీసుకుంటే సహజసిద్ధంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తాజా కూరగాయలు, పప్పుధాన్యాలతో కూడిన సమతులాహారంతో పాటు తక్కువ మోతాదులో తినడం జపనీయుల డైట్ ప్లాన్‌లో కీలకమని చెబుతున్నారు. తక్కువ మోతాదులో జపనీయులు మైండ్‌ఫుల్ ఈటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వారు తమ కడుపు 80 శాతం నిండగానే ఆహారం తీసుకోవడం నిలిపివేస్తారు. ఈ విధానం ఫ్యాటీ లివర్ డిసీజ్ ముప్పును నియంత్రించడమే కాకుండా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది.జపనీయులు అధికంగా కూరగాయలు తీసుకుంటారు. వీటిలో విటమిన్లు, మినరల్స్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో లివర్‌లో కొవ్వును నియంత్రిస్తాయి. రైస్, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలు అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు కరుగుతుంది. ఇక జపనీయులు ఆరోగ్యానికి మేలు చేసే గ్రీన్‌టీని అధికంగా సేవించడంతో పాటు షుగర్, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తక్కువగా తీసుకుంటారు.

# మనిషి రూపంలో వినాయకుడిని కొలిచే ఏకైక గుడి.. ఎక్కడుందంటే..



గణేషుడు రానే వచ్చాడు.. ఊరు.. వాడా.. గల్లీ గల్లీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ఆసీనులయ్యారు. దేశ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారు భక్తులు. గణేష్ మండపాల్లో స్వామి వారికి రెండు పూటలా పూజలు చేస్తూ తమ భక్తిని చాటి చెబుతున్నారు. ఇక గణేషుడి ఉత్సవాలు మహారాష్ట్రలో ధూం ధాంగా ఉంటాయి. భారీ స్థాయిలో, ఎత్తైన విగ్రహాలు నెలకొల్పుతారు. అయితే, దేశంలో ఏ ప్రాంతమైనా.. ఏ ప్రదేశమైనా.. ఏ గుడి అయినా.. ఏ మండపం అయినా.. వినాయకుడిని ఏనుగు తల రూపంలో ఉన్న గణనాథుడిగానే కొలుస్తారు. అందమైన ఆ రూపంలో.. పొడవాటి తొండం, బొద్దుగా ఉన్న బొర్రతో చూడచక్కని రూపుతో ఉన్న గణపయ్యను జగమంతా పూజిస్తుంటుంది.

అయితే, మనిషి రూపంలో వినాయకుడిని ఎప్పుడైనా ఊహించుకున్నారా? మనిషి రూపంలో వినాయకుడికి పూజలు ఎప్పుడైనా చేశారా? అంటే మనిషి తల కలిగిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేయడం చూశారా? దాదాపు అసాధ్యమనే చెబుతారు. కానీ, మీరు భావించే తప్పు. వినాయకుడిని మనిషి తల రూపంలో పూజించే చోటు ఒకటి ఉంది.

ఆ రూపంలో ఆయనకు ఒక గుడి కూడా కట్టించారు భక్తులు. ఆ గుడిలో నిత్యం పూజలు కూడా చేస్తుంటారు. మరి ఆ ప్రత్యేకమైన టెంపుల్ ఎక్కడుంది? ఆ టెంపుల్‌లో వినాయకుడి మనిషి రూపంలో ఉండటానికి కారణం ఏంటి? ఇందుకు సంబంధించిన ప్రత్యేక వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**ఆది వినాయక దేవాలయం..**

ఈ వినాయకుడి ఆలయం తమిళనాడులో ఉంది. ఈ ఆలయం పేరు ఆది వినాయకుడు టెంపుల్. ఇక్కడ గణేశుడు మనిషి రూపంలో పూజించబడతాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇలా మనిషి రూపంలో వినాయకుడిని పూజించే ప్రపంచంలోనే ఏకైక ఆలయం ఆది వినాయకుని ఆలయం. ఈ ఆలయంలో గణపయ్య ముఖరూపం.. ఏనుగు తల రూపంలో కాకుండా పూర్తిగా మనిషి ముఖ రూపంలో ఉంటుంది.

**మనిషి ముఖ రూపంలో ఎందుకు పూజిస్తారు?**

గణేషుడిపై కోపోద్రిక్తుడైన శంకరుడు.. ఆ గణేషుడి తలను శరీరం నుంచి వేరు చేస్తాడు. ఆ తరువాత గణేషుడిని మొండెంపై ఏనుగు తలను అమరుస్తారు. అప్పటి నుంచి ముల్లోకాలూ ఏనుగు రూపంలో ఉన్న గణపతినే పూజిస్తారు. కానీ, ఇక్కడి భక్తులు మాత్రం గణపతి మొదటి రూపాన్నే పూజిస్తారు. గణపతి మొదట్లో ఎలా ఉండేవాడో.. ఆ రూపంలో ఆయన్ని ఆరాధిస్తారు భక్తులు. అందుకే ఈ ఆలయానికి ఆది వినాయకుడు అని పేరు కూడా పెట్టారు.

**ఆదివినాయక ఆలయానికి ఎలా చేరుకోవాలి..**

ఈ ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిరువారూర్ జిల్లాలో కుట్నూర్ నుండి 3 కి.మీ దూరంలో తిల్లతర్పన్ పురి అనే ప్రదేశంలో ఉంది. ఈ ఆలయానికి విమానంలో కూడా వెళ్లవచ్చు. ఆలయానికి సమీపంలోనే విమానాశ్రయం ఉంది. అదేఏ తిరుచిరాపల్లి విమానాశ్రయం. ఇది సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒకవేళ మీరు ట్రైన్‌లో వెళ్లాలనుకుంటే.. చెన్నై చేరుకున్న తరువాత తిరువారూరుకు రైల్‌లో వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

## ఆర్థిక ఇబ్బందులా.. లక్ష్మీదేవి అనుగ్రహం కోసం రోజు ప్రతిరోజూ ఈ పనులు చేసి చూడండి..



లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందడానికి.. ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ప్రతి ఒకరు అనేక రకాల జ్యోతిష్య పరిహారాలను చేస్తూనే ఉంటారు. లక్ష్మీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి అనేక రకాల చర్యలు పురాణగ్రంథాల్లో పేర్కొనబడ్డాయి. కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా లక్ష్మీదేవిని ఎలా ప్రసన్నం చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.

హిందూ మతంలో సంపదలకు అధిదేవత లక్ష్మీదేవి. సిరి, సంపద, కీర్తి, ఆనందాన్ని అందించే దేవతగా పరిగణించబడుతుంది. అందుకనే సిరి సంపదలను ఇచ్చే లక్ష్మీ దేవి ఆరాధనకు హిందూ మతంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందిన వ్యక్తులకు సంపద, సుఖ జీవితానికి లోటు ఉండదు. లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందడానికి.. ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ప్రతి ఒకరు అనేక రకాల జ్యోతిష్య పరిహారాలను చేస్తూనే ఉంటారు. లక్ష్మీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి అనేక రకాల చర్యలు పురాణగ్రంథాల్లో పేర్కొనబడ్డాయి. కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా లక్ష్మీదేవిని ఎలా ప్రసన్నం చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.

**ఉదయం లేవగానే ప్రవేశ ద్వారం కడగాలి**

విశ్వాసాల ప్రకారం లక్ష్మీదేవికి పరిశుభ్రత అంటే చాలా ఇష్టం. పరిశుభ్రత ఉన్న ఇళ్లలో మాత్రమే లక్ష్మీదేవి నివసిస్తుందని నమ్ముతారు. వాస్తు శాస్త్రం ప్రకారం ఇంటి ప్రధాన ద్వారం చాలా శుభ్రంగా ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే భగవంతుడిని స్మరించుకుని ఇంటి ముందు నీటితో శుభ్రం చేయాలి. అనంతరం ముగ్గులతో అలంకరించండి. ఇలా రోజూ చేయడం వలన లక్ష్మదేవి త్వరగా సంతోషపడుతుంది. ఆ ఇంటిలో ఎల్లప్పుడూ సంతోషం ఆనందం నెలకొంటుంది.

**ప్రధాన ద్వారం వద్ద దీపం**

ఇంటిలోని ప్రధాన ద్వారానికి ప్రత్యేక స్థానం ఉంది. కనుక ప్రతి రోజూ ఉదయం ఇంటి ముందు ముగ్గు వెయ్యడమే కాదు.. సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం వద్ద నెయ్యి దీపం వెలిగించండి. ఈ పరిహారంతో లక్ష్మి దేవి చాలా త్వరగా ప్రసన్నమవుతుంది. ఆ ఎల్లప్పుడూ సిరి సంపదలకు లోటు లేకుండా అనుగ్రహిస్తుంది.

**తులసి ఆరాధన:**

లక్ష్మీదేవి, శ్రీ విష్ణువుకు చాలా ప్రీతికరమైనదితులసి. ఈ తులసి మొక్కను నిత్యం పూజించే ఇళ్లలో లక్ష్మీదేవి తప్పకుండా నివసిస్తుందని నమ్ముతారు. ప్రతిరోజూ ఉదయం తులసి మొక్కకు నీరు సమర్పించి సాయంత్రం నెయ్యి దీపం వెలిగించడం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయి.

**సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించండి:**

వేద జ్యోతిషశాస్త్రం ప్రకారం సూర్య భగవానుడికి క్రమం తప్పకుండా అర్ఘ్యం సమర్పించే వారి ఇళ్లు ఆనందం, శ్రేయస్సు, కీర్తితో నిండి ఉంటాయి. సూర్య భగవానునికి ప్రతిరోజూ నీటిని సమర్పించడం వల్ల జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది.

నుదుటిపై కుంకుమ

వేద జ్యోతిష్యశాస్త్రం ప్రకారం రోజూ ఉదయం పూజ చేసిన తర్వాత కుంకుమని నుదుటిపై కుంకుమతో బొట్టు పెట్టుకోవాలి. హిందూ మత విశ్వాసాల ప్రకారం ఉదయం పూజ చేసిన తర్వాత నుదుటిపై తిలకం ధరించడం వలన లక్ష్మీదేవి ప్రసన్నమవుతుంది.

## పొరపాటున కూడా దీపాన్ని ఇలా వెలిగించకండి.. చేసిన పూజ ఫలితం దక్కదు



ఇంట్లో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తరిమికొట్టొచ్చని, వాస్తు దోషాలను సైతం దీపం దూరం చేస్తుందని శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. దీపం వెలిగించడం వల్ల ఎన్నో రకాలుగా లాభం జరుగుతుంది. అయితే దీపం వెలిగించే సమయంలో కచ్చితంగా కొన్ని రకాల నియమాలను పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నియమాలను పాటించకుండా దీపాన్ని వెలిగిస్తే...

హిందూ మతంలో దేవుళ్లను పూజించడంలో ఎన్ని విధానాలు అందుబాటులో ఉన్నా దీపం వెలిగించడం మాత్రం సాధారణం. దేవలయాలు మొదలు ఇంట్లో ప్రతీరోజు రెండుసార్లు దీపాన్ని వెలిగిస్తున్నారు. ధూపం, దీపం లేకుండా ఏ పూజ కూడా సంపూర్ణంగా ముగిసిందని చెప్పరు. ఇక హిందూ సంప్రదాయం శతాబ్దాల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది.

ఇంట్లో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తరిమికొట్టొచ్చని, వాస్తు దోషాలను సైతం దీపం దూరం చేస్తుందని శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. దీపం వెలిగించడం వల్ల ఎన్నో రకాలుగా లాభం జరుగుతుంది. అయితే దీపం వెలిగించే సమయంలో కచ్చితంగా కొన్ని రకాల నియమాలను పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నియమాలను పాటించకుండా దీపాన్ని వెలిగిస్తే మంచి కంటే చెడు ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది. ఇంతకీ దీపం వెలిగించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.? ఎలాంటి నియమాలు పాటించాలి.? లాంటి పూర్తి వివరాలు మీకోసం..

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. నెయ్యి లేదా నూనెతో దీపాన్ని వెలిగించడం వల్ల ప్రయోజనాలు ఉన్నాయి. ఒక్కో దేవతార్చనకు ఒక్కో విధంగా దీపాన్ని వెలిగించాల్సి ఉంటుంది. ఒకవేళ నెయ్యి దీపాన్ని వెలిగిస్తే దీపం మీ ఎడమ చేతి వైపు ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ నూనె దీపం వెలిగిస్తే మీ కుడి చేతి వైపు ఉండేలా చూసుకోవాలి. దీపాన్ని దేవునికి దూరంగా ఉంచకూడదు. దీపం మధ్యలో ఆరిపోకుండా తగినంత నూనె ఉండేలా చూసుకోవాలి.

కోరికలు నెరవేరాలని భగవంతుడిని ప్రార్థిస్తే నూనె దీపాన్ని వెలిగించాల్సి ఉంటుంది. ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే దుర్గమాత ముందు నెయ్యి దీపం వెలిగించాలని పండితులు చెబుతున్నారు. ఇలా చేస్తే ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు. శనిదేవుడిని ఆరాధించేందుకు ఆవనూనె లేదా నువ్వుల నూనెతో దీపం వెలిగిచాలి. ఏలిననాటి శని ప్రభావం ఉన్న వారు ఇలా చేస్తే సమస్యలు తగ్గుతాయి. శనివారం ఆవనూనె దీపం వెలిగించడం ద్వారా శని దోష ప్రభావం తగ్గుతుంది. హనుమంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి మల్లెపూ నూనెతో దీపాన్ని వెలిగించాలి.

ఒకవేళ జాతకంలో రాహు-కేతు దోషాలు ఉన్నట్లయితే అవిసె నూనెతో దీపం వెలిగించాలని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం ముందు ఆవు నెయ్యి దీపం వెలిగించడం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయి.

## ఆదివారం నాడు తులసి ఆకులను అస్సలు తుంచొద్దు.. ఎందుకో తప్పక తెలుసుకోండి..



హిందూ మతంలో తులసి మొక్కను పవిత్రంగా భావిస్తారు. తులసి మతపరమైన దృక్కోణం నుండి ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా ఆయుర్వేదంలో దాని ప్రయోజనాలను కూడా ప్రస్తావించింది. అంతేకాకుండా, హిందూమతం ప్రకారం తులసికి సంబంధించిన అనేక నియమాలను ప్రజలు తప్పక గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆదివారం నాడు తులసి ఆకులను అస్సతు తుంచకూడదు. మరి దీని వెనుక ఉన్న కారణాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**ఆదివారం నాడు తుసి ఆకులను అస్సలు తుంచొద్దు.. ఎందుకో తప్పక తెలుసుకోండి..**

హిందూ మతంలో తులసి మొక్కను పవిత్రంగా భావిస్తారు. తులసి మతపరమైన దృక్కోణం నుండి ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా ఆయుర్వేదంలో దాని ప్రయోజనాలను కూడా ప్రస్తావించింది. అంతేకాకుండా, హిందూమతం ప్రకారం తులసికి సంబంధించిన అనేక నియమాలను ప్రజలు తప్పక గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆదివారం నాడు తులసి ఆకులను అస్సతు తుంచకూడదు. మరి దీని వెనుక ఉన్న కారణాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**మతపరమైన ప్రాముఖ్యత..**

హిందూ మత గ్రంథాలలో, తులసి ఆకు మహిమ గురించి ఎంతగానో చెప్పడం జరిగింది. దానిలోని ఒక ఆకు కూడా ఎంతో పుణ్యాన్ని కలుగజేస్తుంది. తులసి మొక్కలో లక్ష్మి దేవి నివసిస్తుందని భావిస్తారు. తులసిని రోజూ పూజిస్తే ఆ ఇంట్లో ఎప్పుడూ సుఖ సంతోషాలు ఉంటాయని నమ్ముతారు. దీంతో పాటు, ఆర్థిక సమస్యలు, ప్రతికూలత నుండి కూడా ఉపశమనం పొందుతారు.

**ఆదివారం ఆకులు తెంచొద్దు..**

పౌరాణిక విశ్వాసాల ప్రకారం.. తులసి విష్ణువుకు చాలా ప్రీతికరమైనది. అదే సమయంలో హిందూ విశ్వాసాల ప్రకారం ఆదివారం కూడా విష్ణువుకు అంకితం చేయబడింది. ఈ కారణంగా ఆదివారం నాడు తులసి ఆకులను తుంచొద్దని పండితులు చెబుతారు.

**ఈ రోజు కూడా తులసిని తెంపొద్దు..**

ఆదివారాలు మాత్రమే కాకుండా.. చంద్రగ్రహణం, సూర్యగ్రహణం, ఏకాదశి, ద్వాదశి, సూర్యాస్తమయం తర్వాత కూడా తులసి ఆకులను తుంచొద్దు.

ఎందుకంటే ఈ తేదీల్లో తులసి భగవంతుడు శ్రీ హరి కోసం నిర్జల వ్రతం ఆచరిస్తుందని విశ్వాసం. అందుకే, ఈ రోజుల్లో తులసిని తుంచడం మానుకోవాలి. అలాగే ఈ తేదీల్లో తులసికి నీరు కూడా పోయవద్దు.

## మీకు ఈ సంకేతాలు కనిపించాయా? ఇంట్లోకి లక్ష్మీ దేవి వస్తుందని అర్థం..!

హిందూ మతంలో లక్ష్మీదేవికి విశేష ప్రాముఖ్యత ఉంది. సిరిసంపదలకు ప్రతిరూపంగా లక్ష్మీదేవిని కొలుస్తారు. లక్ష్మీదేవి అనుగ్రహం పొందిన వ్యక్తి జీవితంలో ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని విశ్వాసం. అయితే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. కొన్ని సంకేతాలు వ్యక్తికి కనిపించినా.. అనిపించినా.. వారి జీవితంలో మంచి రోజులు ప్రారంభం కాబోతున్నాయని అర్థం. ఇదే విషయాన్ని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. మరి లక్ష్మీ దేవి రాక ముందు ఎలాంటి సంకేతాలు కనిపిస్తాయో ఓసారి తెలుసుకుందాం..హిందూ మతంలో లక్ష్మీదేవికి విశేష ప్రాముఖ్యత ఉంది. సిరిసంపదలకు ప్రతిరూపంగా లక్ష్మీదేవిని కొలుస్తారు. లక్ష్మీదేవి అనుగ్రహం పొందిన వ్యక్తి జీవితంలో ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని విశ్వాసం. అయితే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. కొన్ని సంకేతాలు వ్యక్తికి కనిపించినా.. అనిపించినా.. వారి జీవితంలో మంచి రోజులు ప్రారంభం కాబోతున్నాయని అర్థం. ఇదే విషయాన్ని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. మరి లక్ష్మీ దేవి రాకముందు ఎలాంటి సంకేతాలు కనిపిస్తాయో ఓసారి తెలుసుకుందాం..

**ఇలాంటి కలలు వస్తాయి..**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. మంచి రోజులు ప్రారంభమయ్యే ముందు సదరు వ్యక్తికి మంచి కలలు వస్తాయి. కలలో దేవుడిని చూడటం, కలలో నిధి కనిపించడం, చెట్లు, మొక్కలు, పచ్చదనం కనిపించడం జరుగుతుంది. కలలో ఇవి కనిపిస్తే.. త్వరలోనే మీ జీవితంలో మంచి రోజుల ప్రారంభానికి ప్రతీకగా పేర్కొంటున్నారు జ్యోతిష్య పండితులు.

**పచ్చని చెట్లు..**

మంచి రోజులు రావడానికి ముందు మీ ఇంట్లో చెట్లు, మొక్కలు పచ్చగా ఎదుగుతుంటాయి. ముఖ్యంగా తులసి మొక్క పచ్చగా, అందంగా కనిపిస్తుంటుంది. అదే విధంగా ఇంట్లోని అరటి చెట్లు, మనీ ప్లాంట్ కూడా పచ్చగా మారుతాయి. ఈ సంకేతం కూడా శ్రేయస్సుకు చిహ్నంగా పేర్కొంటున్నారు నిపుణులు.

**మంచి విషయాలు జరగడం..**

మీ జీవితంలో మంచి రోజులు రాబోవడానికి ముందు.. ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. వాతావరణం సానుకూలంగా మారడం ప్రారంభం అవుతుంది. ఒక వ్యక్తి ఏదైతే అనుకున్నాడో అది నిజం కావడం ప్రారంభమవుతుంది. అంతేకాదు.. వ్యక్తిలో సానుకూల శక్తి కూడా ప్రవహిస్తుంది.

**ఇవి కనిపించడం ప్రారంభమవుతుంది..**

ఒక వ్యక్తి తన ఇంట్లో నల్ల చీటమ గుంపును చూసినప్పుడు, ఉదయం శంఖం ధ్వనిని విన్నప్పుడు మంచి సంకేతంగా పేర్కొంటారు. ఇవి మీకు కనిపించినట్లయితే.. లక్ష్మీ దేవి మీ పట్ల ప్రసన్నురాలైందని, మీపై దయ చూపిందని అర్థంగా పేర్కొంటున్నారు జ్యోతిష్య పండితులు. అంతేకాదు.. లక్ష్మీ దేవి త్వరలోనే మీ ఇంటికి వస్తుందని చెబుతున్నారు.